# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 11-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 331 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### సొంతూళ్లకు హైదరాబాద్‌వాసుల పయనం...

సంక్రాంతి పర్వదినం కోసం హైదరాబాద్ వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు! తమ తమ సొంతిళ్లల్లో కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్య పండుగను జరుపుకోవడానికి నగరవాసులు పట్నాన్ని ఖాళీ చేస్తున్నారు! బస్సులు, రైళ్లు, విమానాలు, సొంత వాహనాల్లో పండుగ కోసం సొంతూళ్లకు బయలుదేరారు. చాలామంది కార్లు, ఇతర వాహనాల్లో బయలుదేరడంతో హైదరాబాద్ – విజయవాడ

### తెలుగు యూట్యూబర్‌కు 20 ఏళ్ల జైలు

తెలుగు యూట్యూబర్ భార్గవ్‌కు విశాఖపట్నం కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. 14 ఏళ్ల ఓ బాలికపై లైంగిక దాడి కేసులో విశాఖ ప్రత్యేక పోక్సో కోర్టు ఈ తీర్పును వెల్లడించింది. బాధితురాలికి రూ. 4లక్షల నష్టపరిహారం కూడా ఇవ్వాలని ఆదేశించింది. కాగా, భార్గవ్ 'ఫన్ బకెట్' పేరుతో వీడియోలు చేసి పాప్యులర్ అయ్యాడు.

## రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా

# అభివృద్ధి చేయడమే నా కల

## హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించాం




**- ఇతర దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందన్న సీఎం**

**- ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతం తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతుందన్న సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,జనవరి10,(నిజం చెపుతాం) హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇతర దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందన్నారు. సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ... హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా అభివృద్ధి చేయడమే తన కల అన్నారు....

ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడానికి హైదరాబాద్ సిద్ధమవుతోందని సీఎం అన్నారు. హైదరాబాద్ ను వరదలు లేని నగరంగా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు చెప్పారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ను అనుసంధానించే రేడియల్ రోడ్లు నిర్మించబోతున్నట్లు చెప్పారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఉన్న ప్రాంతం తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతుందన్నారు. నైపుణ్యాలు, ఉద్యోగ కల్పనపై ప్రధానంగా దృష్టి సారించినట్లు చెప్పారు. రాష్ట్రానికి తీర ప్రాంతం లేదని, అందుకే డ్రైపోర్టు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తే అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా మార్చేందుకు 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకు వస్తున్నామని, ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామన్నారు.

## విదేశీ పర్యటనకు వెళ్లనున్న ప్రధాని మోదీ



న్యూఢీల్లీ,జనవరి10,(నిజం చెపుతాం) ప్రధాని మోది విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఫిబ్రవరి 11, 12 తేదీల్లో ఫ్రాన్స్ వేదికగా జరగనున్న ఏఐ సదస్సుకు మోదీ హాజరుకానున్నారు.ఈ విషయాన్ని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ వెల్లడించారు. కృత్రిమమేధ వినియోగం, వాటి పర్యవసానాలపై ఈ సదస్సులో చర్చించే అవకాశముంది."ప్రధాని మోదీ ఫ్రాన్స్ పర్యటనకు రానున్నారు. ఇక్కడ నిర్వహించబోయే 'ఏఐ సదస్సు' ప్రక్షించ శక్తుల మధ్య సంభాషణలకు వేదిక కానుంది. అమెరికా, చైనా, భారత్ తోపాటు పలు గల్ఫ్ దేశాలు ఈ సదస్సుకు హాజరవుతాయి" అని మేక్రాన్ తెలిపారు.

## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు

### రూ.25 వేల పూచీకత్తు బాండ్‌పై రాహుల్ గాంధీకి బెయిల్



న్యూఢీల్లీ,జనవరి10,(నిజం చెపుతాం) పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి పుణే కోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2023 మార్చిలో లండన్‌లో వీరసావర్కర్‌ను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యల మీద సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్ పుణేలోని కోర్టులో పరువు నష్టం కేసు వేశారు.ఈ కేసుకు సంబంధించి ఈరోజు రాహుల్ గాంధీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. ఆయనకు రూ.25 వేల పూచీకత్తు బాండ్‌పై ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీకి పూచీకత్తుగా కాంగ్రెస్ సీనియర్ నేత మోహన్ కోర్టుకు హాజరయ్యారు.

## హరీశ్ రావును 28వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దు...

- హరీశ్ రావుపై పంజాగుట్ట పీఎస్‌లో చక్రధర్ గౌడ్ ఫిర్యాదు
- కేసు నమోదు కావడంతో హైకోర్టులో హరీశ్ రావు క్వాష్ పిటిషన్
- హరీశ్ రావును 28వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దని మధ్యంతర ఆదేశాలు

హైదరాబాద్,జనవరి10,(నిజం చెపుతాం) తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు తాత్కాలిక ఊరట లభించింది. పంజాగుట్ట పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో హరీశ్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను గతంలో విచారించిన న్యాయస్థానం... హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. ఈరోజు నేడు మరోసారి ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది.కౌంటర్ దాఖలు చేయాలని ఫిర్యాదుదారు చక్రధర్ గౌడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది.గత అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గంలో హరీశ్ రావుపై చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే హరీశ్ రావు కక్షకట్టి తనను



క్రిమినల్ కేసుల్లో ఇరికించారని, తన ఫోన్‌ను ట్యాప్ చేయించారని ఆరోపిస్తూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో హరీశ్ రావు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

## బంజారాహిల్స్ పీఎస్‌లో కేటీఆర్‌పై కేసు నమోదు..

**- నిన్న ఏసీబీ విచారణకు హాజరైన కేటీఆర్**

**- అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించినట్లు ట్రాఫిక్ పోలీసుల ఫిర్యాదు**

**- బీఆర్ఎస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించినట్లు ఫిర్యాదు**



హైదరాబాద్,జనవరి10,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌పై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఫార్ములా ఈ–రేసింగ్ కేసులో కేటీఆర్ నిన్న ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఈ సమయంలో అనుమతి లేకుండా బీఆర్ఎస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారని ట్రాఫిక్ పోలీసులు ఫిర్యాదు చేశారు.ట్రాఫిక్ పోలీసుల ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు గెల్లు శ్రీనివాస్, బాల్క సుమన్, మన్నె గోవర్ధన్, క్రిశాంక్, జైసింహ తదితరులపై కేసు నమోదు చేశారు. కాగా, ఫార్ములా ఈ–రేసింగ్ కేసులో కేటీఆర్ ఇప్పటికే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వరకు ర్యాలీ నిర్వహించినట్లు ఫిర్యాదు



## వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిసిన కేటీఆర్

### ఫార్ములా ఈ-రేసింగ్ కేసు అంశాలను తండ్రికి వివరించిన కేటీఆర్

హైదరాబాద్,జనవరి10,(నిజం చెపుతాం) మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. శుక్రవారం సాయంత్రం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో పార్టీ అధినేతను కలిశారు. కేసీఆర్‌ను కలిసిన సమయంలో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు అంశాలను వివరించారు. నిన్నటి ఏసీబీ విచారణకు సంబంధించిన వివరాలను కూడా కేసీఆర్‌తో పంచుకున్నారు.

## క్షమాపణలు చెప్పడంలో తప్పులేదు...

### - టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు




తిరుమల,జనవరి10,(నిజం చెపుతాం) వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం టోకెన్ల జారీ వేళ జరిగిన తొక్కిసలాట ఘటనపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మరోసారి స్పందించారు. తొక్కిసలాట ఘటనకు బాధ్యులైన వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఈ ప్రమాదంపై క్షమాపణలు చెప్పడంలో తప్పులేదని, క్షమాపణలు చెప్పినంత మాత్రాన చనిపోయిన వారు తిరిగి రారన్నారు. ఎవరో ఏదో మాట్లాడారని అన్నింటికి స్పందించాల్సిన అవసరమైతే లేదన్నారు.

## తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

**- రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన**

**- ఉపాధ్యాయ స్థానాలకు సర్వోత్తమ్ రెడ్డి, మల్కా కొమురయ్య పేర్ల ప్రకటన**

**- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరు ప్రకటన**



జనవరి10,(నిజం చెపుతాం) తెలంగాణలో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది. రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటించారు. నల్గొండ–వరంగల్–ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా పులి సర్వోత్తమ్ రెడ్డి (వరంగల్), కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా మల్కా కొమురయ్య (పెద్దపల్లి), కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీ అంజిరెడ్డి (సంగారెడ్డి)ని ఎంపిక చేసినట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు.

## ఆదివాసీలపై సీఎం రేవంత్ వరాల జల్లు

హైదరాబాద్,జనవరి10,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రాంతాలు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల ప్రతినిధులు విద్య, ఉద్యోగావకాశాలు, రోడ్లు, రవాణా, సాగు, తాగునీటి వంటి పలు అంశాలు, సమస్యలను ముఖ్యమంత్రికి విన్నవించారు. ఆదివాసీల కోసం ఇప్పటికే



చేపట్టిన పలు విషయాలను ప్రస్తావిస్తూ వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.

# యాదగిరిగుట్టలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు





**-ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్న భక్తులు**
**-నరసింహ నామస్మరణంతో మార్మోగిన ఆలయం**
**-వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,కలెక్టర్ హనుమంతరావు**

యాదగిరిగుట్ట, జనవరి10 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో శుక్రవారం వైకుంఠ (ముక్కోటి )ఏకాదశి వేడుకలుఘనంగా నిర్వహించారు. దేవస్థాన ప్రధానాలయం ఉత్తర ద్వారం ద్వారా ఉదయం 5:15 గంటలకు స్వామివారు వైకుంఠనాధుడిగా గరుడ వాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వాామువారిని కనులారా వీక్షించి తరించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,అనువంశిక ధర్మకర్త నరసింహామూర్తి,ఈవో భాస్కరరావు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొలనుపాక భూమి సమస్య నిరూపిస్తావా.....



**- లక్ష్మి నరసింహ స్వామి పాదాల దగ్గర ముక్కు రాస్తావా : మదర్ డైరీ చేర్మన్ మధుసూదన్ రెడ్డి.**
**- మరోసారి హాస్పిటల్లో చెకప్ చేయించుకో : మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్.**

తుర్కపల్లి, జనవరి 10(నిజం చెపుతాం) :కొలనుపాక గ్రామం లో తలెత్తిన భూమి సమస్య ను ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అంతాగాడుతూ బురద చళ్లుతున్నారని, దానిలో ఎమ్మెల్యే సంబంధం ఉందని నిరూపిస్తావా... లేక లక్ష్మి నర్సింహా స్వామి పాదాల దగ్గర ముక్కు రాస్తావా అని మదర్ డైరీ చేర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ కొలనుపాక గ్రామం లో తలెత్తినటువంటి భూమి సమస్య కు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు గని, వారి సంబందించిన వారికి గని ఎలాంటి సంబంధం లేదు అని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా లో ఉన్న ఒకే ఒక్క బిసి ఎమ్మెల్యే ని ఎదగానివ్వకుండా చేస్తున్నారని అన్నారు. ఈ పది సంవత్సరాలలో చేయలేని అభివృద్ధి ఒక సంవత్సరం లో నె చేసాడని, ప్రజలకి అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తూ ఎదుగుతూ... ఉండని ఓర్వలేక బురద చల్లుతుర్రు అని అన్నారు.అనంతరం మాజి మార్కెట్ కమిటీ చేర్మన్ శంకర్ నాయక్ మాట్లాడుతూ..... మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత మతి కోల్పోయిన మాట్లాడుతున్నారు అని, గతంలోనె ఆమెకు ఆరోగ్యం బాగాలేక హస్పిటల్ కి వెల్లారు అని, ఇప్పుడు కూడా ఆమె కు మతి భ్రమించింది అని మరో సరి హాస్పిటల్ కి వెళ్లి చూపించు కోవాలని సూచించారు.కొలనుపాక భూమి సమస్య కి ఎమ్మెల్యే కి గని వారి కి సంబంధించిన వారికి సంబంధం ఉన్నటు నిరూపిస్తే రాజీనామా చేస్తామని... లేని పక్షం లో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రాజకీయ సన్యాసం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎలుగాల రాజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్,ఎస్ సి సెల్ అధ్యక్షులు సోనాయిలా రఘు,తాజా మాజి ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్,నాయకులు వెంకటేష్ ,హనుమంత్ రెడ్డి,సోమల వెంకటేష్,కోమటిరెడ్డి రెడ్డి భాస్కర్ రెడ్డి,రాజారామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ విజన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు




జనవరి 10 ( నిజం న్యూస్ నకిరేకల్ ) నకిరేకల్ పట్టణంలోని సాహితీ నగర్ కు చెందిన న్యూ విజన్ పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో అమ్మాయిలు వివిధ రకాల ముగ్గులను వేసి గొబ్బెమ్మలను పెట్టి నుత్యాలను చేయడం అలాగే అబ్బాయిలు పంచ కట్టుతో హిందువుల ఔన్నత్యాన్ని చాటి చెప్పారు హరిదాసు వేషధారణ వేసి బిక్షాటన చేయడం విశేషంగ ఆకట్టుకుంది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మతుర అశోక్ కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది హిందువులు జరుపుకునే పండుగలలో అతి ముఖ్యమైన పండుగని మిగతా పండుగలు తిథులను అనుసరించి చేస్తారు సంక్రాంతి పండుగ మాత్రం సూర్య గమనాన్ని బట్టి చేస్తారు ప్రతిసంవత్సరం జనవరి 13 14 15 తేదీల్లో మాత్రమే చేస్తారు ముఖ్యంగా మా పాఠశాలలో పిల్లలకు విద్యతోపాటు మన సాంప్రదాయాలను మన పండుగల విశిష్టతను తెలియజేయడంలో ముందు వరుసలో ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రదోనోపాధ్యాయులు అశోక్ కుమార్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బీసీ పోలీస్ అధికారులకు ప్రాధాన్యత కల్పించాలి

**- సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన బీసీ నేత లింగం గౌడ్**



మిర్యాలగూడ జనవరి 10 (నిజం చెపుతాం న్యూస్)హైదరాబాద్: బీసీ పోలీస్ అధికారులకు ఎస్సై స్థాయి నుంచి ఐపీఎస్ స్థాయి వరకు ప్రాధాన్యత గల పోస్టుల్లో అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ లేఖ రాశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ అన్ని అర్హతలు, సిన్సియారిటీ, సీనియారిటీ ఉన్నప్పటికీ బీసీ పోలీస్ అధికారులకు పదోన్నతులు, కీలక పోస్టింగుల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం లాబీయింగ్ చేసే వారు, రాజకీయ ప్రాబల్యం ఉన్న కొంతమంది రెండు కులాలకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చి మెజార్టీ బీసీలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. ప్రతిభావంతమైన బీసీ అధికారులను లూప్ లైన్ లేదా విఆర్ లో ఉంచడం దారుణమని, ఈ పరిస్థితి వెంటనే మారాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బీసీ అధికారులకు ప్రాధాన్యత గల పోస్టింగ్‌లలో అవకాశం కల్పించి వారిని న్యాయంగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ గౌడ్, గోదా రవి తదితరులు పాల్గొన్నారు.

# తక్షణం అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడండి

**- అండర్ పాస్ నిర్మాణం కోసం ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ పిలుపు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 10(నిజం చెపుతాం)భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర జాతీయ రహదారి దాటడానికి తక్షణం అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అండర్ పాస్ నిర్మాణం కోసం ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవో భవన్ భువనగిరిలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ఎండి.జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ...ఆనాడు పాలకులు రోడ్లు వేస్తున్నప్పుడే ఆ రోడ్లను దాటడానికి అండర్ పాస్ నిర్మాణాలు చేపట్టకపోవడం వల్లనే వందలాదిమంది ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని ఆవేదన వెలుబుచ్చా. జాతీయ, రాష్ట్రస్థాయి రోడ్ల నిర్మాణం చేపడుతున్నప్పుడు ఆ రోడ్లు దాటి ఇతర గ్రామాలకు ప్రయాణాన్ని ఎట్ల కొనసాగిస్తారని ఒక అంచనాకు ఆనాడే రావలసి ఉండెనని కానీ అది ఏమి పట్టించుకోక రోడ్లు నిర్మాణం చేయడం వల్లనే ఈరోజు 40 గ్రామాల ప్రజలు నానా నరకయాతనపడుతు రోడ్డు దాటుతూ...తమ ప్రాణాలు కోల్పోతున్నారని, గాయపడి వికలాంగులుగా మారుతున్నారని దీనితో ఆయా కుటుంబాలు అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం బాధ్యత తీసుకొని భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర వెంటనే అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేసినారు. జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ అనేకమంది రైతులు, కూలీలు,విద్యార్థులు, కార్మికులు,ప్రయాణికులు ప్రభుత్వ ఐటిఐ దగ్గర ఉన్న జాతీయ రహదారిని దాటుతూ ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసినారు. ప్రభుత్వము ప్రజల యొక్క ప్రాణాలు కాపాడే కాడ తగిన బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల అవసరాల కోసం రోడ్ల నిర్మాణము చేపట్టడం ఎంత ముఖ్యమో ఆ రోడ్లు దాటడానికి కూడా అండర్ పాస్ నిర్మాణాలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని సూచించారు. ఈనెల 20న పార్టీలకతీతంగా అండర్పాస్ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని పెద్ద ఎత్తున ధర్నాలో మా పార్టీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేస్తామని నిర్మాణం చేపట్టే వరకు సిపిఎం,ఇతర పక్షాలు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ముందుంటామని వారు తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య,బి.ఎస్.పి రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ,బిఆర్ఎస్ మండల,పట్టణ కార్యదర్శులు జనగాం పాండు,కిరణ్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ,సిపిఎం భువనగిరి మండల,పట్టణ కార్యదర్శులు పల్లెర్ల అంజయ్య,మాయ కృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్బాయిగాని వెంకటేష్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిపిఎం నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి,కొలుపుల వివేకానందు,కాంగ్రెస్ పార్టీ భువనగిరి మాజీ మండల అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం,కొండా అశోక్, వనం రాజు,మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, అండర్ పాస్ నిర్మాణం సాధన కమిటీ కో - కన్వీనర్ మందడి సిద్ధారెడ్డి,సిల్వేరు మధు ఆయా గ్రామాలకు సంబంధించిన మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు బోనగిరి రాములు, ఎస్.అశోక్,సిహెచ్. వెంకటమ్మ,ఆర్. భాగ్యలక్ష్మి,బి.కొండల్ రెడ్డి,శివకుమార్,కే. వెంకరెడ్డి,సిహెచ్. సత్యనారాయణ,బి. రాములు,సైదుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చాకలి, చాకలోడు, ఆప్టల్ అని పదే..పదే... కులం పేరుతో మాట్లాడితే నాలిక గుంజీ కోస్తాం...

**- నిర్మాత అని అనుకుంటున్న త్రిపురనేని చిట్టిబాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**
**- చాకలి కులస్తులపై ఆయన మాట్లాడినటువంటి పదజాలాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం...**
**- ఖబర్దార్ చిట్టిబాబు తక్షణమే క్షమాపణ చెప్పాలి.**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 10(నిజం చెపుతాం) నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా మండల కేంద్రాల్లో రజక సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని తెలంగాణ రజక సంఘాల స్టేట్ కోఆర్డినేటర్ వడ్డేబోయిన శ్రీధర్,జిల్లా రజక సంఘం సీనియర్ నాయకులు సిరికొండ శివ కుమార్ ఈ సంధర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రజకులను కులం పేరుతో చిన్న చూపు చేసి చాకలి, చాకలోడు,ఆప్టల్ అని పదే..పదే... కులం పేరుతో మాట్లాడితే నాలిక గుంజీ కోస్తాం... బిడ్డ ఊరుకునేది లేదు. అని అన్నారు. హైద్రాబాద్ లోని ఇటీవల కాలంలో ఒక ప్రైవేటు న్యూస్ ఛానల్ లో లైవ్ డిబేట్ లో సిని నిర్మాత అని అనుకుంటున్న ఓ పిచ్చి త్రిపురనేని చిట్టిబాబు మాట్లాడుతూ...ఆప్టర్ చాకలి ఆప్టల్ ఒక చాకలోడు అని పదే పదే...మాట్లాడి వాక్యాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర రజక జాతి ఆత్మ గౌరవన్ని దెబ్బతీసేలా మాట్లాడడం ఒక నిర్మాత సంస్కారం కాదని, ఆనాడు బడుగు బలహీనవర్గాలకు చెందిన అన్ని కులాలు సమానమేనని మన దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, గుర్తు చేసుకుంటూ... కులము పేరుతో మదమెక్కి మాట్లాడిన చిట్టిబాబు అనే వ్యక్తి రజక జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా రజక సంఘాల సోదరులంతా ఏకమై రాస్తారోకులు,నిరసన కార్యక్రమలతో మీ ఇంటిని ముట్టడించి కేసు నమోదు చేస్తామని హెచ్చరిస్తూ నువ్వు క్షమాపణ చెప్పపపోతే నీకు బుద్ధి చెప్పేంత వరకు వదిలేది లేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డేబోయిన శ్రీధర్, సిరికొండ శివ కుమార్, గట్టికొప్పుల శ్రీనివాస్, దొంతిసారం శంకర్,శ్రీను పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్

**- బీజేపీ పార్టీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అనంతుల పాండు రంగారెడ్డి,**



మోటకొండూరు: జనవరి 10(నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అనంతుల పాండు రంగారెడ్డి, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తండా కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించి రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కారణంగా రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేనస్తూ... మోటకొండూరు మండల తహసిల్దార్ కు మెమొరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పీసరి తిరుమల్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు మల్ల అశోక్,మండల ప్రధాన కార్యదర్శి అలేటి నాగరాజు,మండల కోశాధికారి బాల్ద నరసింహులు,మండల యువ మోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్,మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్,గడ్డం రమేశ్,భూత్ అధ్యక్షులు పూర్మ తిరుమల్,రేగు ఇస్తారి,భూమండ్ల మురళి,కోంతం యాదిరెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గట్టుపల్ మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



### - ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల రమేష్

గట్టుప్పల్,జనవరి10,(నిజం చెపుతాం):గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి గవర్నమెంటును ప్రారంభించారు.ఈ క్రికెట్ టోర్నమెంటుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా క్రీడాకారులకు బహుకరించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు,గ్రామ ప్రజలు,అభిమానులు, తదితరులు,పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలు ఉత్తర ద్వార దర్శనాలు

### - గోదారంగనాద స్వామి ఆశీస్సులు పొందిన భక్తులు



మిర్యాలగూడ జనవరి 10 (నిజం చెపుతాం న్యూస్)ఈదులగూడ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు తెల్లవారుజామున భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిపారు. భక్తజనాలు పెద్ద సంఖ్యలో హాజరై గోదారంగనాద స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ముక్కోటి ఏకాదశి పవిత్ర దినమని, విష్ణువుకు అతి ప్రీతిపాత్రమైన ఏకాదశి గా భక్తులు విశ్వసిస్తారు.వైష్ణవ సంప్రదాయంలో విశిష్టమైన ఈ పండుగను వేడుకగా జరపడం ఆనవాయితీ. ఈ రోజు ఉపవాస దీక్ష చేపట్టి భక్తులు దేవాలయాలను సందర్శించడం విశేషం.ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ బండి యాదగిరి రెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ చల్లా నాగమ్మ వెంకన్న లు పాల్గొన్నారు. వారు స్వయంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆహారం పంపిణీ చేశారు.ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ముక్కోటి ఏకాదశి సందర్భాన్ని పురస్కరించుకుని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న ప్రతి భక్తుడికి సకల శుభాలు కలగాలని కోరుకున్నారు.

## శ్రీ రామకృష్ణ విద్యాలయంలో విజ్ఞానమేళా



ఆలేరు జనవరి 10 (నిజం చెపుతాం) విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి విజ్ఞాన మేళాలు దోహదపడుతాయని శ్రీ రామకృష్ణ విద్యాలయ వ్యవహర్త బండిరాజుల శంకర్ అన్నారు.పాఠశాల వార్షిక విద్యా క్యాలెండర్ ప్రకారం పాఠశాలలో విజ్ఞాన మేళాను నిర్వహించినట్లు శంకర్ అన్నారు.ఈ మేళాలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు అందరు విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని వివిధ అంశాలకు సంబంధించిన ప్రాజెక్టులను ప్రదర్శించారని తెలుపుతూ పాల్గొన్న విద్యార్థులందరినీ అభినందించారు.మేళాను సందర్శించిన విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్,ఆచార్యులు జూకంటి సిద్ధులు,నారగోని భీమేశ్,బొడ్డు రమేశ్,గుగ్గిళ్ళ జయమ్మ,మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి,కాయితి అన్నపూర్ణ,అంబాల ప్రసన్నలక్ష్మి,అప్పాల స్వరూప,మైలబోయిన పావని,ఆత్మకూరి దీపిక,యెనగందుల కవిత,యానాల సరస్వతి,వంగపల్లి శ్వేత,పిడిశెట్టి భవాని,ఎం.కృష్ణమూర్తి,వేముల భవాని,హేమలత,మౌనిక,విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆలేరు లో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



ఆలేరు జనవరి 10 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ గోధ రంగనాయక స్వామి దేవాలయం లో శుక్రవారం నాడు ముక్కోటి ఏకాదశి పూజలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శన భాగ్యము భక్తులకు కలిగింది.శేషగిరి రాజు పంతులు ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.పూజ అనంతరం విష్ణు సహస్ర పారాయణం,మంగళ హారతులతో ఆరాధన చేయడం జరిగింది.భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆశీర్వదించి,లక్ష పుష్పార్చన జరిగింది.13వ తేదీన సాయంత్రం స్వామి వారి కళ్యాణం కు రావాలని పిలుపు ఇచ్చారు.ట్రస్టు సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దాతల సహకారం

### - సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అభినందన





మిర్యాలగూడ జనవరి 10 (నిజం చెపుతా న్యూస్)
మిర్యాలగూడ: ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడలో దాతల సహకారంతో విద్యార్థులకు టైలు, బ్యాడ్జీలు, బెల్టులు పంపిణీ చేసి, పాఠశాలలో ఏర్పాటు చేసిన మినీ గ్రీన్ గార్డెన్‌ను సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతోంది. అయితే, దాతలు ముందుకొచ్చి విద్యార్థుల అభ్యున్నతికి సహాయ సహకారం అందించడాన్ని అభినందించాలి" అని అన్నారు.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో అన్ని రంగాల్లో ఎదుగుతున్నారని" అన్నారు.
సహాయదారులు వివరాలు:
1. జి. బేబి రాణి – రెండు మోటార్ల కోసం ?40,000
2. కుర్ర కాంతి–కృష్ణ కాంత్ నాయక్ – గేట్ ఏర్పాటుకు ?16,000
3. సూర్య రామారావు డయోగ్నస్టిక్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కుర్ర కాంతి–కృష్ణ కాంత్ నాయక్ సంయుక్తంగా టైలు, బ్యాడ్జీలు, బెల్టుల కోసం ?45,000
4. కే. పరశురాములు, ఎం. శారద బాయి, బి. జనార్దన్ రెడ్డి సంయుక్తంగా మైక్ బహూకరణకు ?15,000
5. గుడపురి లక్ష్మణ్, కన్నెబోయిన వెంకటేశ్వర్లు వాకర్స్ అసోసియేషన్ ద్వారా 50 మొక్కలు
6. జి. గాంధీ (వినాయక హాస్పిటల్) – గార్డెన్ ఫినిషింగ్ కోసం ?5,000
7. నూతన ఉపాధ్యాయులు జానయ్య, లక్ష్మయ్య, స్వామి, మీనా, జంగయ్య, భవాని – మినరల్ ప్లాంట్ రిపేర్ కోసం ?30,000

సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ దాతలను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఎంఆర్వో హరి బాబు, ఎంఈఓ బాలు నాయక్, 17వ వార్డు కౌన్సిలర్ రవి నాయక్, కౌన్సిలర్ నర్సిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ భవాని, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్ బేగం, ధన లక్ష్మీ, వెంకటరమణారెడ్డి, బేబి రాణి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు దాతల సహకారంతో అందిన ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యాభ్యాసంలో ముందుకు సాగాలని సబ్ కలెక్టర్ సూచించారు.

# శ్రీశ్రీశ్రీ ఆది మహావిష్ణు కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





చౌటుప్పల్,జనవరి 10(నిజంచెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి 9వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీశ్రీశ్రీ ఆది మహావిష్ణు దేవాలయంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఆలయ దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే కుటుంబానికి స్థానిక నాయకులు మరియు దేవస్థానం అధ్యక్షులు వరకాంతం జంగారెడ్డి మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పించి,స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయంభు లింగ శ్రీ మహావిష్ణువు కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులందరికీ, మునుగోడు నియోజకవర్గ మరియు తెలంగాణ ప్రజలందరికీ శ్రీ మహావిష్ణువు ఆశీస్సులతో ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కళ్యాణ మహోత్సవంలో శ్రీ ఆది మహావిష్ణువు దేవస్థానం అధ్యక్షులు వరకాంతం జంగారెడ్డి–పుష్ప దంపతులు,రాజ గోపురం దాత బక్క భీమిరెడ్డి–మంజుల దంపతులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం...



ఆలేరు జనవరి 10 (నిజం చెపుతాం) రైతుల సమస్యలు పరిష్కరించకుండా రైతులను పూర్తిగా విస్మరించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమార స్వామి గౌడ్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణ కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నాడు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు.రైతులకు,కౌలు రైతులకు రైతు భరోసా ద్వారా 15000 రైతు కూలీలకు 12000, అదేవిధంగా ధరణి తొలగించి భూ భారతి ఏర్పాటుచేసి రైతుల భూ సమస్య పరిష్కరిస్తానని ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఏడాది కాలం గడిచిపోతున్న పట్టించుకోవడం లేదన్నారు.పంట రుణమాఫీ 2 లక్షల రూపాయలు రైతులు అందరికీ లబ్ధి చేకూరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను బిజెపి పార్టీ ఎండగడుతుందని బిజెపి రాష్ట్ర కార్యాలయం పై నాయకులపై దాడులు చేయిస్తున్నారని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మార్వో అంజిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ ,జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్ ,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి సురేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు మాసపేట రాజు గౌడ్ ఓబిసి మండల ప్రధాన కార్యదర్శి అంకం రాజు నాయకులు వడ్డేపల్లి కిషన్,శేషత్వం అమరేందర్,బైరి మహేందర్,గాజరాజుల శంకర్,శ్యామల శ్రీకాంత్,ఎలగల వెంకటేష్,గాదే వాసు,చుక్క రాజు,గిరిబోయిన పరశురాములు,కూరెల్ల అజయ్,కొత్తపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు





చౌటుప్పల్,జనవరి 10(నిజంచెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ముందస్తుగా భోగి,సంక్రాంతి,కనుమ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం జరుపుకునే ప్రతి పండగ ప్రకృతితో మమేకమై ఉంటుందని,ఈ పండగ సంక్రమణం అనగా మార్పు ప్రకృతిలో జరుగుతున్నందున ఈ మార్పును మనం ఆహ్లాదకరంగా అనుభవించాలని,ఈ చలికాలంలో శరీర ఉష్ణోగ్రత పెంచడానికి భోగి మంటలు, ఆటపాటలు ఉష్ణాన్ని ఉద్భవించగలిగే నువ్వులు,బెల్లం ఆరగించడం జరుగుతుందన్నారు. చిన్నపిల్లలకు భోగి పండ్లు(రేగి పండ్లు,నువ్వులు,పూలు, బియ్యం,చెరకు) పరిచయం చేయడానికి వారి తలపై పోస్తాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,గాంధీ గ్లోబల్ ట్రస్ట్ మండల అధ్యక్షురాలు సంధ్య, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాయిగూడెం వాసి కి డాక్టరేట్ ప్రధానం



రామన్నపేట జనవరి 10 (నిజం చెపుతాం) మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామం మధ్యతరగతి కుటుంబానికి చెందిన వీరమళ్ళ లింగస్వామి గౌడ్ అనాటమీలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆయన చిన్నతనంలోనే తండ్రిని కోల్పోవడం వలన తన తల్లి కష్టపడి చదివించింది. ఆయన పట్టుదలతో చదివి యం.ఎస్సీ పూర్తి చేసి పిహెచ్ డి అనాటమీలో "మోకాలి కీలు" కు సంబంధించినటువంటి వివిధ లిగ్మెంట్స్, మెనిస్కస్ లపై చేసినటువంటి పరిశోధనలకు గాను డా. డి.వై పాటిల్ విద్యాపీట్ యూనివర్శిటీ పూణే మహారాష్ట్ర వారు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. లింగస్వామి ప్రాథమిక విద్యను కొమ్మాయిగూడెంలో, హైస్కూల్ విద్య మరియు ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేటలో, డిగ్రీ విద్యను నాగార్జున ప్రభుత్వ కళాశాల నల్గొండలో, పీజీ విద్యను కామినేని మెడికల్ కాలేజీ నార్కట్ పల్లిలో పూర్తి చేసారు. ప్రస్తుతం ఆయన నీలిమ మెడికల్ కాలేజీ హైదరాబాద్ లో ప్రొఫెసర్ గా యం.బి.బి.ఎస్ విద్యార్థులకు అనాటమీ భోధిస్తున్నారు. ఆయన స్వగ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి సంవత్సరం టెన్త్ క్లాస్ బ్యాచ్ లకు 2009 సంవత్సరం నుండి మొదటి బహుమతికి రూ. 5016/–,ద్వితీయ బహుమతికి రూ. 3016/–లు ప్రతి సంవత్సరం ఇస్తున్నారు.

## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



రాజాపేట,జనవరి 10(నిజంచెపుతాం) తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధనోపాధ్యాయుల సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం రాజాపేటరాజాపేట మండల విద్య వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ చందా రమేష్ మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల మండల కన్వీనర్ ఎం.శశి కుమార్ ల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండలం లోని ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్,జిల్ల ప్రభాకర్,శ్రీనివాస్ రెడ్డి ,వసంత, కిరణ్మయి,కోటిరెడ్డి,విజయలక్ష్మి ,శ్రీనివాసులు,శోభ, జయంత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





### - నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

చౌటుప్పల్,జనవరి 10(నిజం చెపుతాం):చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో కొలువైన శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయానికి శుక్రవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వచ్చిన సందర్భంగా పూర్ణ కుంభం మరియు మంగళ వాయిద్యాలతో వేద పండితులు ఘన స్వాగతం పలికారు.శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని వెంకటేశ్వర స్వామిని మనసారా కోరుకుంటున్నానని అన్నారు.అనంతరం శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు.శ్రీ బాలాజీ రామకృష్ణ దేవస్థానం అధ్యక్షుడుగా నాగిళ్ల రామచంద్రం,ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్,సంస్కృతిక కార్యదర్శి ఎలకరాజు మల్లేష్,ఉపాధ్యక్షుడు చింతల ప్రభాకర్ రెడ్డి,ఉదరి శ్యామ్, ఉష్కాగుల శ్రీనివాస్, కోశాధికారిగా కానుగు శేఖర్ ముదిరాజ్,సహాయ కార్యదర్శి తోర్పునూరి మల్లేష్ గౌడ్,ప్రచార కార్యదర్శి తూర్పునూరు నరసింహ,ఆరుట్ల లింగస్వామి, సాంస్కృతిక కార్యదర్శి గట్టు పవన్,అనంతుల నరసింహ,నకరకంటి శ్రీశైలం,చెవగోని మహేష్ గౌడ్,చామకూర రాజయ్య,బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి,గౌరవ సలహాదారులు చింతల దామోదర్ రెడ్డి,చిక్క నరసింహ,నాంపల్లి శ్రీనివాస్,బాల్యం వెంకటా చలపతి,దాచేపల్లి రాజు,ధర్మకర్తల మండలి బత్తుల శ్రీశైలం,బోయ రామచంద్రం,బడుగు మాణిక్యం,పాలడుగు వెంకన్న,గుజ్జల సురేందర్ రెడ్డిలు నియమితులయ్యారు. దేవాలయ కమిటీ పాలకవర్గాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించి,నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,పబ్బు రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,పట్టణ నాయకులు,పంతులు బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



ఆలేరు జనవరి 10 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం లోని స్థానిక ప్రైమరీ స్కూల్ గర్ల్స్ హైస్కూల్,బాయ్స్ హైస్కూల్ లో ఎస్.ఎఫ్.ఐ.,డి.వై.ఎఫ్.ఐ మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ,డి.వై.ఎఫ్.వై మండల కార్యదర్శి కాసుల నరేష్,బోనగిరి గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని,మహిళల సృజనాత్మక నైపుణ్యానికి ప్రతిబింబాలు ముగ్గులు అని అన్నారు.వారి ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగ పడుతాయని,విద్యార్థినిలు ఎవ్వరికీ బయపడుకుండ ప్రస్తుతమున్న సమాజంలో అన్ని రంగాల్లో ముందుండి తమ వ్యక్తిగత జీవితంలోనే కాకుండా దేశ ఉజ్వల భవిష్యత్తు కు అండగా ఉండాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ లక్ష్మి,ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు భారతమ్మ,బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మంజుల,రిటైర్డ్ టీచర్ మంద సోమరాజు,పూల నాగయ్య ఎస్.ఎఫ్.ఐ,డి.వై.ఎఫ్.ఐ నాయకులు కంతి విక్రమ్,కామని ప్రణయ్,కంతి రాజు, మోరిగాడి పృథ్వి,గాడిపల్లి ప్రశాంత్,రేగోటి ప్రశాంత్ పాటశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సేవే భగవంతుని సేవ

### - శ్రీ యోగానంద సరస్వతి



ఆలేరు జనవరి 10 (నిజం చెపుతాం)తల్లిదండ్రుల సేవే భగవంతుని సేవ అని ఆదిలాబాద్ గోపాలకృష్ణ మఠం సారథి శ్రీ యోగానంద సరస్వతి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాకలోని శ్రీ మాతా పితృ గోక్షేత్రంలో జరుగుతున్న శత చండీయాగంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు.ఇలాంటి యాగాల వల్ల మాత్రమే సనాతన ధర్మ పరిరక్షణ సాధ్యమన్నారు.తొగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి కూడా యాగంలో పాల్గొనీ అనుగ్రహ భాషణం చేశారు.చండీమాత అంటే ఉగ్రరూపం అని మాత్రమే భావించకూడదని,ఆ తల్లి సహజంగా శాంతమూర్తి అని ధర్మం తప్పినప్పుడు ఆమెకు ఆగ్రహం కలుగుతుందని మాధవానంద స్వామి అన్నారు.శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శత చండీ హెూమం లో సుదర్శన హెూమం,లక్ష్మీ నరసింహ హెూమం వంటి క్రతువులను వేద పండితులు నిర్వహించారు.లక్ష కుంకుమార్చన తో పాటు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఆలేరు మరియు కొలనుపాక తదితర గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు యాగానికి విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఖబర్దార్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి..మా ఎమ్మెల్యే జోలికి వస్తే సహించబోం కాంగ్రెస్ నేతలు

### -మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్న గొంగిడి ..నమిల మహేందర్,బుడిగె పెంటయ్య గౌడ్



రాజపేట,జనవరి10(నిజంచెపుతాం)మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురువారం ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ బీర్ల ఐలయ్య ను భూదందల ఐలయ్య అనడాన్ని ఖండిస్తున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ అన్నారు.రాజపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అనైతికంగా తన ప్రక్కన భూమి దందా దొంగలను పెట్టుకొని మా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను రాజకీయంగా ఎదుర్కోలేక బురద జల్లాలని చూస్తున్నారు. ఎమ్మెల్యేకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వ లేక అక్కసుతో బీర్ల పేరు భూదందాల ఐలయ్యగా అభివర్ణించారని,కానీ ఆలేరు ప్రజలు బీర్ల ఐలయ్య కాదునీళ్ల ఐలయ్య అంటున్నారని వర్షాలు పడని ఆలేరు గడ్డపై నియోజకవర్గంలో చెరువులు కుంటలు చెక్ డ్యాములు కుంటలు నిండుగా నీళ్ళు నింపుతుంటే ప్రజల మనిషి నీళ్లు తెప్పించిన అపర భగీరథుడుగా ప్రజలు నామకరణం చేయగా ఓర్వలేక మాట్లాడుతున్నారని.బలహీనవర్గాల నాయకుడైన మా ఎమ్మెల్యేని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక ఇలాంటి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని విమర్శించారు.మాజీ ఎమ్మెల్యే సునీతకు మొన్న పదవి పదవిపోయి మతిభ్రమించి ఏ ఆధారం లేకుండ మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కు పిచ్చి ఉంటే యశోదకో,ఎర్రగడ్డకో వెళ్ళాలి కాని ప్రెస్ మీట్ కి కాదన్నారు.పది రోజుల సమయం ఇస్తున్నాం,ఏ ఒక్క ఆధారం మా ఎమ్మెల్యే ప్రమేయం ఉందని నిరూపిస్తే మా ఎమ్మెల్యే రాజీనామాకు సిద్ధంఉన్నారని, లేకపోతే మీరు రాజకీయ సన్యాసంతీసుకుంటారని,మళ్ళీ పిచ్చి కూతలు కూస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ విఠల్ నాయక్, బాలరాజు, నాయకులు ఇంజ నరేష్, బల్ద శ్రీకాంత్,బొద్దుల నగేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

ఆలేరు జనవరి 10 (నిజం చెపుతాం) మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తహసిల్దార్ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బోడ ఉదయ భాగ్య మరియు సిఐటియు జిల్లా నాయకులు రమేష్ లు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులకు ఫిక్సుడు వేతనం 10 వేళ రూపాయలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని వేసవి కాలంలో స్కూల్ పిల్లలకు మెను చార్జి సగమే కట్టిస్తున్నారని,మెనూ చార్జిని యధావిధిగా పూర్తిగా చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికుల వంట సరుకుల రేట్లు పెరిగి డబ్బులు ఎక్కువ ఖర్చవుతున్నాయని,దీనిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని సరిపోయే విధంగా డబ్బు లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కావున ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సరుకుల దారులు తగ్గట్టుగా మెను చార్జీలు ఇప్పించాలని పలు అంశాలతో కూడిన వినపత్రాన్ని ఎమ్మార్వో ఇవ్వడం జరిగింది.అట్టి సమస్యలను ఎమ్మార్వో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చర్య తీసుకుంటానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఆసియా,బండి రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎన్ పి ఎల్-4 క్రికెట్ లో గెలుపొందిన జట్టుకు బహుమతి ప్రధానం చేసిన

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు మునగాల రమణారెడ్డి




సంస్థాన్ నారాయణపురం,జనవరి10,(నిజం చెపుతాం)సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటులో విజయం సాధించిన జడ్పీహెచ్ఎస్ స్కూల్ జట్టు క్రీడాకారులకు బహుమతిని అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యొక్క టోర్నమెంట్ నిర్వహిస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్ధంగుల నరసింహ్మ,ఉప్పల లింగస్వామి,లకు ఆర్గనైజర్ ఉప్పల నాగరాజు,కొండా శ్రీకాంత్,కొండా నవీన్,విడం సాయి కిషోర్ నేత,పల్లె ఆనంద్,కొప్పు రామకృష్ణ,మిరియాల శ్రీహరి,రాసముల సంపత్,లకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు,అభిమానులు,తదితరులు, పాల్గొన్నారు.

## మిర్యాలగూడ బస్టాండ్ ఘటన

### -డ్రైవర్‌పై దాడిచేసిన నూనావత్ అఖిల్‌కు 14 రోజుల రిమాండ్



మిర్యాలగూడ జనవరి 10 (నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ వద్ద జరిగిన ఉదంతం తీవ్ర కలకలం రేపింది. గత నెల 18న హైదరాబాదు-మిర్యాలగూడ డిపో బస్సును ప్లాట్‌ఫాం 03కు తీసుకొస్తున్న డ్రైవర్ గండికోట శ్రీనివాస్‌ను, తన బైక్ అడ్డుగా పెట్టిన నూనావత్ అఖిల్ తీవ్రంగా దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించాడు. బస్ డ్రైవర్‌ను మాటలు వినకుండా దాడి చేయడంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు.ఈ ఘటనపై టూ టౌన్ పోలీసులు దర్యాప్తు నిర్వహించి నూనావత్ అఖిల్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. గౌరవ మేజిస్ట్రేట్ ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించారు. టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగర్జున మాట్లాడుతూ నేరస్తుడిపై కఠిన చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కేసులో యస్.ఐ రాంబాబు, పోలీసు సిబ్బంది లక్ష్మణ్, సమద్, రైటర్లు అక్బర్, రామకృష్ణ, నరేష్ కీలక పాత్ర పోషించారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు...

### -ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



వలిగొండ జనవరి 10 (నిజం చెపుతాం)మండల పరిధిలోని పైల్వాన్ పూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి మరియు సభ్యులు తెలిపారు. ఎజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ ఆడపడుచులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు. ఈ ముగ్గుల పోటీలు ఆదివారం ఉదయం నుండి ప్రారంభించడం జరుగుతుందని ముగ్గులను పరిశీలించి అక్కడే విజేతలకు బహుమతి ఇవ్వడం జరుగుతుందని ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. మొదటి బహుమతిగా రూ. 2016/-ద్వితీయ బహుమతిగా రూ. 1016/- మూడవ బహుమతి నుండి ఆరవ బహుమతి వరకు చీరలు బహుమతులుగా ఇవ్వబడునని అన్నారు. అదేవిధంగా ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ఉంటుందని ఎజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలు గ్రామ ఆడపడుచులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు కోరారు.

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఉత్తర ద్వారం ద్వారా దర్శనం

### -స్వామి వారిని దర్శించుకున్న మండల తహసీల్దార్, ఎస్సై





వలిగొండ జనవరి 10 (నిజం చెపుతాం)మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు శ్రీ స్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చారు. ఈ ప్రత్యేక పర్వదినాన్ని పురస్కరించుకొని వలిగొండ మండల తహశీల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి, వలిగొండ ఎస్ఐ. యుగేందర్ గౌడ్ సకుటుంబ సమేతంగా సందర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శనం కోసం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి కానుకలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ధర్మకర్తలు గుండు జగన్ మోహన్ రెడ్డి, అరూర్ వెంకటేష్, కొడితాల కరుణాకర్, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## సేవాలాల్ క్యాలెండరు ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీర్ల



రాజాపేట,జనవరి10 (నిజంచెవుతాం)సేవాలాల్ మహారాజ్ క్యాలెండర్ ను శుక్రవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యఆధ్వర్యంలో జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ ప్రచురించిన క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు విట్టల్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య, లచ్చిరాం నాయక్, మన్యా నాయక్, రమేష్ నాయక్,నరసింహనాయక్,చందు,భంగి సీతారాం,బాలు, హీరాలాల్ ,మోహన్, లింగా, శ్రీనివాస్,హారి శ్రీకాంత్,భాస్కర్,నవీన్,పంగ్య,మంత్య,నాగరాజు,కీర్య ఆంజనేయులు, నరేష్,బిచ్చు,శ్రీను, గణేష్,వినోద్, శ్రీకాంత్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నారాయణపురం మండల కేంద్రంలో అభయ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను ప్రారంభం

## - నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి





మునుగోడు ప్రతినిధి,సంస్థాన్ నారాయణపురం, జనవరి10,(తెలంగాణ గళం):యాదాద్రి భువనగిరి జిల్లాలో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపురం గ్రామము నందు ఆర్థికంగా వెనుకబడిన సుమారు 40 నలభై మంది గ్రామీణ మహిళల సాధికారత కోసం 90 తొంబై రోజుల ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచ%శీ%ద్ర స్వామిజి,కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగస్వామి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాల కృష్ణ,కేంద్ర సంచాలకులు,లావణ్య,గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.రీగల్ రెక్సార్డ్,సిఎస్ఆర్ నిధులతో ఉచితంగా టూల్ కిట్స్,కుట్టు మిషన్లు ఇస్తున్నారు.మహిళలందరూ ఈ అవకాశాన్ని శ్రద్ధగా,గైర్హాజరు కాకుండా వచ్చి నేర్చుకోవాలి అని చెప్పడం జరిగింది.అక్కడి మహిళలతో మాట్లాడిన స్వామీజీ వారి స్థితి గతులు చూసి చలించి పోయి,కల్పించిన సేవా కేంద్రం ద్వారా మహిళలు ఉపాధి శిక్షణ పొందాలని చెప్పారు.అభయ అనందనిలయం,ఇబ్రహింపట్నం గ్రామం లో గ్రామీణ యువతకు ఉచిత వసతి భోజన సదుపాయం కల్పించి చదువు కోని,ఉద్యోగం లేని వారికి ఉపాధి ఉపాధి శిక్షణ కల్పిస్తుందన్నారు.

# వేములవాడ పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

## - ముఖ్యఅతిథిగా పాల్గొని ఆట ప్రారంభించిన 21 వ వార్డు కౌన్సిలర్ నరాల శేఖర్

## - క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపిన పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు గిన్నెల శ్రీనివాస్



వేములవాడ జనవరి 10 (నిజం చెపుతాం) వేములవాడ పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం రోజున వేములవాడ పట్టణ 21వ వార్డ్ కౌన్సిలర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రికెట్ టోర్నమెంట్ను టాస్ వేసి ఆట ప్రారంభించారు. అలాగే వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అన్నారు. అలాగే ఆటలో పాల్గొంటున్న క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వేములవాడ పట్టణ స్వర్ణకార సంఘ అధ్యక్షులు గిన్నెల శ్రీనివాసచారి మాట్లాడుతూ ముందుగా క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ కు మీ వెంట మేము ఉన్నామని సహకరించిన పట్టణ స్వర్ణకార స్పాన్సర్ లందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ స్వర్ణకార అధ్యక్షులు గిన్నెల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కత్రోజు వెంకటేష్, కట్ట రమేష్ రంగు శ్రీనివాస్, చిలుముల అరుణ్, శ్రీరామోజు శివకుమార్, పొలాస సంతోష్, కనపర్తి కిరణ్, ఎర్రోజు మహేష్, తిప్పర్తి రాజేష్, తిప్పర్తి మహేష్ ,చిలుముల రాకేష్, పొలాస కృష్ణ, ఇందూరి సుమన్ , పొలాస సత్యనారాయణ, కత్రోజు శ్రీకాంత్ కనపర్తి మంగేష్, గజ్జల హనుమయ చారి, ఎర్రోజు నరసింహ చారి, గజ్జల శ్రీనివాస్, కనపర్తి హనుమాన్లు, చిలుముల రఘు, కందుకూరి ప్రసాద్, తిప్పర్తి శ్రీధర్, శ్రీరామోజు సంతోష్, గిన్నెల సత్యం సహకరించిన స్పాన్సర్లకు పట్టణ స్వర్ణకార సభ్యులందరికీ అధ్యక్షులు గిన్నెల శ్రీనివాస చారి ధన్యవాదాలు తెలిపారు.

# ఇందిరమ్మ కాలనీలో ఎస్డిఎఫ్ నిధుల నుండి బోరు మంజూరు



తంగళ్లపల్లి, జనవరి 10, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలని గ్రామ పంచాయితీ పరిధిలోని 5వ వార్డులో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ సమీపంలో ఎస్.డి.ఎఫ్ నిధుల నుండి కొత్తగా బోర్ వేపియ్యడం జరిగింది. ఇట్టి బోర్ మంజూరికి సహకరించిన సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ (టోనీ) కి గ్రామ ప్రజలందరూ కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం మధుకర్ (చోటు), గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాం నరేష్, కొంపెల్లి శ్యామ్, మాజీ వార్డ్ సభ్యురాలు గోరింటల మాధవి రాజమల్లు, ఎల్లే గంగారాం, అంబటి అంజనేయులు, బల్ల లక్ష్మిపతి, ఎల్లే సంతు, బొల్లి పద్మ, మోర పద్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనూషతో పాటు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చ్కెనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 10 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా పరిధిలో చైనా మంజా నిషేదం.వనపర్తి జిల్లా పరిధిలో చైనా మాంజ పై నిషేధం విధించడం జరిగిందని, జిల్లాలో ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఒక ప్రకటనతో తెలిపారు.రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, న్కెలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చ్కెనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడంతో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,చ్కెనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదే క్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని ఎస్పి తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు. జిల్లా పరిధిలో అన్ని ప్రాంతాల్లో చ్కెనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు సైతం చ్కెనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చ్కెనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ గారు ప్రజలకు సూచించారు.

# మిర్యాలగూడ క్యాంప్ కార్యాలయంలో డైరీ ఆవిష్కరణ



## - ఎంపీ రఘువీర్ రెడ్డికి తిరుపతి స్వామి వారి ప్రసాదం అందజేత

మిర్యాలగూడ జనవరి 10(నిజం చెపుతా%శీ% న్యూస్)మిర్యాలగూడ ట్యాంక్ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి పాల్గొని డైరీ, క్యాలెండర్ను ఆవిష్కరించారు. పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మరియు రెడ్డి కాలనీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.అనంతరం కౌన్సిలర్ శేఖర్ రెడ్డి, 25వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి, తిరుమల తిరుపతి దేవస్థానం నుండి ప్రత్యేకంగా తెప్పించిన స్వామి వారి మహా లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చెల్లా వెంకన్న యాదవ్, జలంధర్ రెడ్డి, 27వ వార్డు ఇంచార్జ్ లక్ష్మణ్, 19వ వార్డు ఇంచార్జ్ బెజ్జం నాగరాజు, రాథోడ్ శ్రీనివాస్, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో ఉపాధికి అవకాశాలు...





## - ఎమ్మెల్యే వనమాడి.

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 10:-..కాకినాడ నగరంలో రోజురోజుకీ వ్యాపారాలు పెంచుకునే అవకాశం కలిగి ఉందని అందువల్ల ఇక్కడ వ్యాపారాలు చేసేందుకు ఎంతో అనువని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అన్నారు. శుక్రవారం మెయిన్ రోడ్డు దగ్గరలోని తిరుపతి భీమాస్ శాఖాహార భోజనశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ ప్రశాంతకు కాకినాడ మారుపేరని ఇక్కడ వివిధ రకాల వ్యాపారులు చేపట్టిన వారు ఎంతో సంతోషకరంగా ఉంటారన్నారు భీమాస్ సంస్థ మరిన్ని వ్యాపార అభివృద్ధి చెందాలని తద్వారా పలువురుకు ఉపాధి లభించాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీపీఠం పీఠాధిపతి స్వామి పరిపూర్ణానంద సరస్వతి మాట్లాడుతూ కాకినాడ నగరంలో వ్యాపార అభివృద్ధికి నగర ప్రజలు సహకార అందించాలని కోరారు. దిన దిన వ్యాపార అభివృద్ధి జరగాలని స్వామీజీ వారిని ఆశీర్వదించారు. ఈ తరహా వ్యాపార రంగంలో వారు నాలుగు తరాల నుంచి ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రంధి బాబ్జి, అరిగెల శ్రీనివాసరావు, మల్లిపూడి వీరు, బచ్చు శేఖర్, పాబోలు పున్నయ్య యాజమాన్యం పసలపూడి గోపాలకృష్ణ, పసలపూడి మోహన్, కొత్త కిషోర్, హరిహరనాథ్, ఈశ్వర రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంనందు ఫీల్డ్అసిస్టెంట్లలకు శిక్షణ తరగతులు



నిజం న్యూస్ బిక్కవోలు మండల ప్రతినిధి జనవరి 10 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంనందు అనపర్తి,రంగంపేట,బిక్కవోలు మండలాల ఫీల్డ్అసిస్టెంట్లకు ఒక్కరోజు శిక్షణా తరగతుల కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా ఎంపీడీవో వి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన సరాసరి వేతనం 300 రూపాయలు వచ్చేలా మార్కొట్లు ఇచ్చిపని చేసేలా మరియు కొలతలపై ఫీల్డ్అసిస్టెంట్లు శిక్షణ తీసుకుని గ్రామస్థాయిలో పనులు చేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు,ఏపీఓ జి. అగస్టీన్ కుమార్,ఈసీ కె.సందీప్ రెడ్డి, రంగంపేట ఈసి రాజేష్, గోకవరం జేఈ పి,రత్న రాజు మరియు ఫీల్డ్అసిస్టెంట్లు పాల్గొన్నారు

# వానికేతన్ హై స్కూల్లో భోగి మంటల సంబరాలు



ఇల్లంతకుంట జనవరి 10(నిజం చెపుతాం) ఇల్లంతకుంట : మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేశారు. విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే నూతన క్రాంతి అని, మూడు రోజులపాటు జరుపుకునే పండుగ అన్నారు. రైతులు తాము పండించిన ధాన్యం ఇళ్లకు చేరుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటి ముందు రంగవల్లులు వేసి జరుపుకునే గొప్ప పండుగ సంక్రాంతి అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తూముకుంట శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రాజు, రమేష్, తిరుపతి, రాజు, శోభ, సుమంగళి, కళ్యాణి, రేఖ, లావణ్య, సునంద, ఉష, రేణుక, జలజ, మౌనిక, స్వాతి, శాంత, పద్మ, షమీమా, మహాలక్ష్మి లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనుల తనిఖీ..





## - తెల్లవారుజామున 32, 33 డివిజన్లలో పర్యటించిన కమిషనర్ భావన ఐఏఎస్

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 10 :-..స్మార్ట్ సిటీ కాకినాడను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత నగర ప్రజల అందరిపైనా ఉందని, పారిశుధ్య నిర్వహణ విషయంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కమిషనర్ భావన ఐఏఎస్ అన్నారు. పారిశుధ్య తనిఖీల్లో భాగంగా శుక్రవారం తెల్లవారు జామునే.. కమిషనర్ భావన నగరంలో పర్యటించారు. 32, 33 డివిజన్లలో సీసీ థియేటర్, ఆనంద్భారతి రోడ్డు, రామకృష్ణారావు పేట, లచ్చిరాజు వారి వీధి ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. రహదారులను శుభ్రపరచడం, డ్రెయిన్లలో చెత్త తొలగింపు, ఇంటింటా చెత్త సేకరణ జరుగుతున్న తీరును గమనించారు. చెత్త సేకరణ ఎలా జరుగుతున్నదీ అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ వాహనాల రాకపోకల సమయాలను పరిశీలించారు. వాహనాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్, ఇన్స్పెక్టర్లు కమిషనర్ వెంట ఉన్నారు.

# పని ఒత్తిడితో బ్యాంకు ఉద్యోగిని బలవన్మరణం



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా):పని ఒత్తిడి కారణంగా బ్యాంకు ఉద్యోగిని బలవన్మరణం చెందింది. పని ఒత్తిడిని తాళలేక ఓ బ్యాంకు ఉద్యోగిని బలవన్మరణానికి పాల్పడిన సంఘటన వెలుగు చూసింది. ఈ ఘటన బాచుపల్లి పీఎస్ పరిధిలో జరిగింది.ఆంధ్రప్రదేశ్ లోని పిఠాపురం గ్రామానికి చెందిన కోట సత్యలావణ్య (32)కు అదే ప్రాంతానికి చెందిన బత్తుల వీరమోహన్తో ఐదేళ్ల క్రితం వివాహమైంది. బాచుపల్లిలోని ఎంఎన్ రెసిడెన్సీలో వారు నివాసం ఉంటున్నారు. లావణ్య బాచుపల్లిలోని బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం చేస్తుంటారు. కొన్నాళ్లుగా బ్యాంకులో పని ఒత్తిడి ఉన్నట్లు ఆమె బంధుమిత్రుల వద్ద వాపోయిందని సమాచారం. ఈ క్రమంలో భవనం పైనుంచి దూకడంతో ఆమె మృతి చెందారు.ఈ ఘటనపై కుటుంబ సభ్యులు శోక సముద్రంలో ఉన్నారు.

# ఎంపీపీ ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు



తంగళ్లపల్లి, జనవరి10, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ఎంపిపి ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది, విద్యార్థులకు పతంగులు ఎగురవేసిన అనంతరం విజేతలకు అందరికీ గుగ్గిళ్ల శరత్ గౌడ్ అధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్.ఎమ్ రాజేష్, ఉపాధ్యాయురాలు ప్రశాంతి, కావ్య, కోలా శ్రీనివాస్, గుగ్గిళ్ల అభిషేక్, గుగ్గిళ్ల హరికృష్ణ, సిరిసిల్ల సాయితేజ, కోలా శ్రవణ్, కోలా రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతనంలోనే సేవాభావం అలవర్చుకోవాలి...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 10 :- ..చిన్నతనంలోనే సేవాభావం అలవరచుకోవాలని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు సూచించారు. ఆయన తనయురాలు అరుణాచలేశ్వరి పుట్టినరోజు వేడుకలు ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు మల్లాడి జయ బాబు సారధ్యంలో ఘనంగా నిర్వహించారు. అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీ వద్ద కేక్ కట్ చేసి ప్రతిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీశ్ ఏర్పర్చిన దుప్పట్లు దుస్తులు మండపాక అరుణాచలేశ్వరీ చేతులమీదుగా పేదలకు పంపిణీ చేశారు.అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజీలో పేదలకు అన్నదానం చేశారు.ఈసందర్భంగా సుబ్బు మాట్లాడుతూ పదిమందికి అండగా ఉండాలని అన్నారు. ప్రతిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ మాట్లాడుతూ అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ ద్వారా 1000 రోజులు భోజన వసతి కల్పిస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.అరుణాచలేశ్వరికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండపాక శ్రీను మండపాక సాయి మండపాక వీర వెంకట సత్యనారాయణ అడపా వీరలక్ష్మ అడపా అనూష కాలాడి వెంకటేష్ సిహెచ్ శేఖర్ మండపాక నాగబాబు ఫౌండేషన్ సభ్యులు మండపాక అరుణాచలేశ్వరి కుటుంబ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఠాపురంలో మినీ గోకులాలు ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**- రైతు శ్రీ యాతం నాగేశ్వరరావుకి గోవులు అందజేత..**

**కాకినాడ జిల్లా పిఠాపురం నిజం బ్యూరో( రామరాజు ) జనవరి 10 :రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులాలకు లాంఛనంగా ప్రారంభోత్సవం**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో అతి తక్కువ సమయంలో గోకులాల నిర్మాణంరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురం నియోజకవర్గం, కుమారపురంలో మినీ గోకులాన్ని ప్రాంభించారు. శ్రీ కృష్ణుడి ఆలయం వద్ద నిర్మించిన ఈ గోకులాన్ని ప్రారంభించి రైతు శ్రీ యాతం నాగేశ్వరరావుకి అందజేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రూ. 1.85 లక్షల వ్యయంతో దీన్ని నిర్మించారు. మినీ గోకులాన్ని ప్రారంభించి నాలుగు గోవులను రైతుకి అందజేశారు. ఇదే వేదిక నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 12,500 మినీ గోకులం షెడ్లను లాంఛనంగా ప్రారంభించారు. అతి తక్కువ సమయంలో భారీ సంఖ్యలో గోకులాల నిర్మాణం పూర్తి చేసి రికార్డు సృష్టించారు. కొబ్బరికాయ కొట్టి శాస్త్రోక్తంగా కుమారపురం మినీ గోకులాన్ని ప్రారంభించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు గోమాతను పూజించి,



పశుగ్రాసాన్ని అందించారు. అనంతరం గోకులం నిర్మాణ శైలిని పరిశీలించారు. గోకులం షెడ్లలో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను పశుసంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు అందిస్తున్న సదుపాయాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. పశువులకు అందిస్తున్న దాణా, అందుబాటులో ఉన్న పశుగ్రాసం వంగడాలు, పశుగణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ చిత్ర ప్రదర్శన ద్వారా క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు పూర్తి చేసిన అభివృద్ధి



పనుల వివరాలతో కూడిన పోస్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ గారు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ శ్రీ షణ్మోహన్ సగిలి, ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, పౌరసరఫరాల కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీ తోట సుధీర్, ఏపీ టిడ్కో ఛైర్మన్ శ్రీ వేములపాటి అజయ కుమార్, కౌడా ఛైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి, పిఠాపురం నియోజకవర్గం జనసేన, టీడీపీ, బీజేపీ ఇంఛార్జులు శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్, శ్రీ ఎస్వీఎస్ఎన్ వర్మ, శ్రీ కృష్ణంరాజు ఇతర ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## దైవనామస్మరణతో మారుమ్రోగిన రామాలయాలు



**- వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవాలయాలలో ఉత్తరద్వారదర్శనాలు,ప్రత్యేక పూజలు**

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 10 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిపి భక్తులకు ఉత్తరద్వారం ద్వార స్వామివారిదర్శనం కల్పించారు బలభద్రపురం గ్రామంలో ప్రతి రామాలయంలోనూ భక్తులు హరినామస్మరణతో ఏకాహాలు నిర్వహించారు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారు దర్శనమిచ్చారు ముక్కోటి ఏకాదశి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు వచ్చిన భక్తులందరికీ ఆలయ కమిటీ వారు అన్న ప్రసాద వితరణ చేశారు సాయంత్రం స్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది.కాలువవీధి,నడివీధి, చెరువువీధి,నందిరామాలయం,గొల్లపేట,వెలమపేట,నైలీలపేట మరియు గ్రామంలోగల అన్ని రామాలయంలోనూ దైవనామస్మరణతో మారుమ్రోగయి ఈ సందర్భంగా కాలవ వీధి రామాలయ కమిటీ సభ్యులు కోనాల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి మరియు విశిష్ట పర్వదినాలరోజుల్లో గ్రామంలో గల అన్ని రామాలయాలకు పుష్పాలంకరణచేసి,పూజలునిర్వహించి భక్తులు ఉదయం నుండి మరుసటి రోజు ఉదయం వరకు దైవ నామస్మరణతో భజనలు చేస్తారని వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేస్తారని గ్రామ ప్రజలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని ఇది ప్రతి సంవత్సరం కొనసాగుతుందని తెలియజేశారు

# తిరుమలలోముక్కోటి వైభవం, ప్రముఖుల దర్శనం అరుదైన ఘట్టం..

**- ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారిని దర్శించుకున్న టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబం**

కాకినాడ జిల్లా జగ్గంపేట నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 10 :- తిరుపతి,తిరుమల శ్రీవారి ఆలయంలో ఉత్తర ద్వారాలు తెరుచుకున్నాయి. గోవింద నామ స్మరణ తో భక్తులు తరలి వస్తున్నారు. దర్శనం కోసం భారీగా భక్తులు బారులు తీరారు. స్వామి వారికి ఏకాంతంగా కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన తరువాత భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. పలువురు ప్రముఖులు శ్రీవారిని దర్శించుకున్నారు. జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, నెహ్రూ మనవడు జ్యోతుల అనీష్ నెహ్రూ, జ్యోతుల నెహ్రూ కుమార్తె అల్లుడు తోట సునీత సర్వారాయుడు దంపతులు ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారిని దర్శనం చేసుకున్నారు, బంగారు వాకిలిలోని బంగారు రథాన్ని కూడా



దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ పది రోజుల పాటు ఉత్తర ద్వార దర్శకం కల్పిస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది అని దర్శనం కోసం ఏర్పాటు చేసిన టోకెన్ల కేంద్రం లో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు అని ఆ విషాద ఘటన చాలా బాధాకరమని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అన్నారు. తిరుమలలో ఈ తెల్లవారు జామున స్వామి వారికి ముందుగా



ఏకాంత పూజలు చేశారు. తర్వాత అభిషేకం సేవ నిర్వహించి ఆ తర్వాత ఉదయం 3.45 కి భక్తులను స్వామి వారి దర్శనానికి అనుమతి ఇచ్చారని. దీంతో, భక్తులు సాక్షాత్తూ శ్రీ మహా విష్ణువును వైకుంఠంలో చూసిన అనిర్వచనీయ ఆనందాన్ని సొంతం చేసుకున్నారని ప్రపంచ మానవాళి అందర్నీ ఆయన కరుణాకటాక్షాలతో ఆశీర్వదించాలని నెహ్రూ కోరారు.

# మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్... జనవరి 10..,నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం పట్టణంలో మోడరన్ విద్యాసంస్థల డిగ్రీ కళాశాల, హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఆవరణలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యాసంస్థల ప్రాంగణమంతా సంక్రాంతిని ప్రతిబింబించే అందమైన రంగవల్లులతో చక్కగా ముస్తాబైనట్లు తీర్చిదిద్దారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రధారణలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి తెలుగు వారు ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. సంక్రాంతి తెలుగువారి సంస్కృతిలో అంతర్భాగం అని పేర్కొన్నారు. అనంతరం హై స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ ఆర్ ఉమాదేవి మాట్లాడుతూ.... విద్యార్థులకు మన సాంప్రదాయ పండుగలను తెలియజేయాలని సంకల్పంతో ప్రతి సంవత్సరం సంక్రాంతి



సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భారతదేశం పండుగల దేశమని, సంతోషం,సందడి కలిస్తే సంక్రాంతి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాలించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను



ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్సాహంగా భోగిమంట వేసి సంక్రాంతి శోభను పట్టణానికి ముందుగానే తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం ఎం.చిట్టిబాబు, డిగ్రీ అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి, మోడరన్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ లో చేరిన వంగల దాలి నాయుడు

**- పార్టీ కండువా వేసి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల**

**- పాలకుల, అధికారుల, దురాగతాలను ఎండగట్టి, ప్రజా సమస్యలపై పోరాడి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు**

పార్వతీపురం, జనవరి 10(నిజం చెపుతాం ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన వంగల దాలినాయుడు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం విశాఖపట్నంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జ్ మాణిక్యం ఠాకూర్ ముఖ్య అతిథిగా జరిగిన జై బాపు... జై భీమ్... జై సంవిధాన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వంగల దాలి నాయుడుకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం అల్లూరి, పార్వతీపురం మన్యం డిసిసి శతక బుల్లిబాబు, పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు, ఏపీసిసి జనరల్ సెక్రటరీ, ఆదివాసి స్టేట్ అబ్జర్వర్ పాచిపెంట శాంతి కుమారి, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, కురుపాం



ఇంచార్జ్ అడ్డాకుల చిన్నారావు సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడాలని, పాలకుల, అధికారుల దురాగతాలను ఎండగట్టాలని , బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాడాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్వతీపురం నుండి వంగల దాలి నాయుడు పార్టీలోకి రావడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుపతి లోప్రత్యేక పూజలు

**- ఎమ్మెల్యే విజయ్ చంద్ర**



పార్వతీపురం, జనవరి 10(నిజం చెపుతాం ప్రతినిధి ): వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర తిరుపతిలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించు కొన్నారు. నియోజవర్గ ప్రజలకు కొత్త సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని శ్రీ వేంకటేశ్వరుని కోరుకున్నారు. రైతులు పాడి పంటలతో పుష్కలంగా సంతోషంగా ఉండాలని, విద్యార్థులు మంచి ఉన్నత విద్యా ప్రమాణాలు అందుకోవాలని నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలతో స్వయం ఉపాధితో సంతోషంగా ఉండాలని దేవదేవుని ప్రార్థించారు ఇతర అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండేలా కరుణించాలని స్నేహభావంతో అంతా కలిసిమెలిసి ఉండి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అందుకు స్థాయిశక్తులు ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు

## ఏకలవ్య స్కూల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తికావాలి

**- ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ**



పార్వతీపురం, జనవరి 11 (నిజం చెపుతాం ప్రతినిధి) : కురుపాం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి అశు తోష్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. ఏకలవ్య మోడల్ స్కూల్ నిర్మాణ పనులను శుక్రవారం పీఒ పరిశీలించారు. పనులలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన జరగాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్దేశిత సమయానికి ముందే పూర్తికావాలని సూచించారు. ఈ పర్యటనలో ప్రాజెక్ట్ అధికారితో పాటు డి.డి. ట్రైబల్ వెల్ఫేర్, డి.ఇ.ఇ. భద్రగిరి, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్ మరియు ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పెద్ద పీఠం వేస్తున్న గ్రామస్తులు



గూడూరు ప్రతినిధి జనవరి 10 నిజం చెబుతాం గూడూరు మండలం గాజులగట్టు గ్రామం పాటిమీదిగూడెం లో అకాల మరణం చెందిన సనుప వెంకటయ్య(63)కుగాజులగట్టు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య కుటుంబ సభ్యులకు చేయుత నిచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపారుఅంతే కాకుండా దహన సంస్కారాలకొరకు ఆర్థిక సహాయాన్ని అందచేసి ఇంట్లో పెద్ద కొడుకుల ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయంతో భరోసా కల్పిస్తున్నారు ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నా గాజులగట్టు గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భట్టు సుధీర్ మంచితనానికి మారుపేరుగా కల్మషం లేని మనిషి లా స్థానికులు ప్రశంషలు కురిపిస్తున్నారుగాజులగట్టు గ్రామ రాజకీయాలకు రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి %వీణ% యాకుబ్ పాషా దీనికి ప్రధాన పాత్ర పోసించి మాజీ సర్పంచ్ పడిగే వసంతా రమేష్ లను మాజీ వార్డ్ మెంబర్ లను పార్టీ నాయకులు కార్యకర్తల కు ముందు చూపుగా నిలవడం విశేషంగా తెలుపుతున్న స్థానికులు

# నూతన టెంట్ హౌస్ ను ప్రారంభించిన కార్పొరేటర్ గద్దె బాబు





వరంగల్ ప్రతినిధి జనవరి 10 నిజం చెపుతా%శీ% గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి ఆదర్శ నగర్ లోని బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మకాయల రాజు నూతనంగా ఏర్పాటు చేసుకున్న టెంట్ హౌస్ ను స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి టెంట్ హౌస్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మాషిక్ సుల్తాన్ నజీర్ సాదిక్ యాకూబ్ తదితరులు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# నేషనల్ అవార్డు కు ఎంపికైక ధైద హర్షిత్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 10,( నిజం న్యూస్).మానుకోట జిల్లా కేంద్రంలో ఇందిరా నగర్ కాలనికి చెందిన ధైద హర్షిత్ తన తండ్రి హరిత మిత్ర అవార్డు గ్రహీత, ధైద వెంకన్నను ఆదర్శంగా తీసుకొని చిన్న వయసు నుంచే పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తూన్నాడు.వారి ఇంటికి వచ్చిన వారికి మొక్కల పంపిణి చేసే వాడు. తాను 3వ తరగతి చదివే నాటికి 10 వేల మొక్కలు పంపిణి చేశాడు దీనిని గుర్తించిన చైల్డ్ లైన్ జిల్లా అధికారులుధైదహర్షిత్‌కు2020లోచైల్డ్‌లైన్‌జిల్లాఅవార్డుతోసత్కరించారు.పర్యావరణపరిరక్షణకోసంపాటుపడుతూనేతననైపుణ్యంతోస్టడిలైట్లు.పడవలు.టువిల్లర్స్. జెసిబి లు తయారు చేస్తూ ఉపాధ్యాయుల అభినందనలు పొందుతున్నాడు. తాను చేస్తున్న సేవలను గుర్తించి నేను సైతం స్వచ్ఛంధ సేవా సంస్థ వారు ప్రీమియర్ నేషనల్ అవార్డు కు ఎంపిక చేశారాని తెలిపారు. ఈ అవార్డు 11వతారీఖుశనివారంరోజుతెలంగాణసారస్వతపరిషత్ఆడిటోరియం.బోగులకుంట.హైద్రాబాద్లోఅందుకోనున్నారు. ఈ సందర్భంగా హర్షిత్ మాట్లాడుతూ, నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేసిన సంస్థ పౌండర్ రవి శ్రీ కి కృతజ్ఞతలు తెలిపారు.

# బ్యాక్ లాగ్ ప్రవేశాల గురించి అవగాహన సదస్సు



వరంగల్ ప్రతినిధి జనవరి 10 నిజం చెప్పుతా%శీ% వరంగల్ పర్వతగిరి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రదేశాల గురించి 202526 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ ప్రవేశాలు మరియు ఆరు ఏడు ఎనిమిది తొమ్మిది తరగతుల బ్యాగ్ లాగ్ ఆదేశాల గురించి అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయురాలు సంధ్య మరియు వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ హాస్టల్లోని అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందంతో విద్య బోధన అందిస్తూ విద్యార్థులకు రాబోయే రోజుల్లో విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి ఉద్యోగం చేయాలనీ ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మరియు ప్రభుత్వ పాఠశాలలో మంచి సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

# సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 10 నిజం న్యూస్ సంక్రాంతి అంటే పెద్ద పండుగని,పంటల పండుగని, పెద్దల పండుగని,పశువుల పండుగ%ఔ%పుడమి పుస్తకంలో ప్రకృతి రాసుకున్న మధురమైన కవిత. గీసుకున్న అద్భుతమైన చిత్రిక. హరితవర్ణపు చీరను కట్టుకుని, బంతి చేమంతులను జడలో తురుముకుని ..రంగవల్లికల రంగుల దారిలో నడిచి వచ్చే సంక్రాంతి దేవతను చూసి మురిసిపోని మనిషి వుండడని. సంబరపడని కర్షకుడు వుండడని. మనిషికి తెలిసిన తొలి పండుగ సంక్రాంతే! బీడు నేలను దుక్కి దున్ని పంటసిరిగా మార్చిన మానవుడికి ఇదే తొలి పండుగ అని సీతారాంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అన్నారు.అప్పట్నుంచే మనిషి జీవితం బహు ముఖాలుగా, బహు విధాలుగా వికసించిందని,అభ్యున్నతి దిశగా అడుగులు వేసిందని అన్నారు. దీనంతటికి కారణం సూర్యుడు. సూర్య భగవానుడే మనకు జీవాధారమని,సమస్త జీవరాశికి, వృక్షజాతి మనుగడకు ఆయనే కారణం అని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలు ఉద్దేశించి మాట్లాడుతూ సంక్రమణం అంటే గమనం. సూర్యుడు ఒక రాశి నుంచి మరో రాశిలోకి అడుగుపెట్టడాన్ని సంక్రమణం అంటామని,ఏడాదిలో సూర్యుడు పన్నెండు రాశులలో ప్రవేశిస్తాడని. ఈ నెలలో ప్రవేశించేది మకర రాశిలోకి. అందుకే ఇది మకర సంక్రాంతి అయ్యిందని,పుష్యమాసంలో వచ్చే మకర సంక్రమణం ఉత్తరాయణానికి నాంది, పుణ్యప్రదం కూడా.అందుకే మకర సంక్రాంతి శుభవేడుకగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుమంగీలాల్,లింగాల మహేష్ గౌడ్,కవిత, వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి, సందీప్,సారిక,విద్యార్థని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గంధంపల్లి, కొత్తపేటలో ఉచిత మెగా క్యాంపు నిర్వహణ...

**- డాక్టర్ ఎం.డి బాలు నాయక్ టీం నాయకత్వంలో.**

**- ఈ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కొమరం కనకయ్య ముఖ్య అతిథిగా, రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షులు రావూరి రామచంద్రయ్యులు హాజరయ్యారు**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 10,( నిజం న్యూస్)కొత్తపేట, గంధంపల్లి గ్రామపంచాయతీ ప్రజలకు మహబూబాబాద్ కు చెందిన డాక్టర్ ఎండి బాలు నాయక్ వారి టీం తో వెనిగళ్ళ జగ్గయ్య కళాక్షేత్రంలో ఉచిత మెగా క్యాంపు నిర్వహించడం జరిగింది. కొత్తపేట గ్రామపంచాయతీ ప్రజలకు ఉచితంగా వైద్యం చేసి మందులు పంపిణీ చేయడం జరిగిందన్ని డాక్టర్ ఎం డి, బాలు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కొమరం కనకయ్య హాజరై క్యాంపు ను ప్రారంభించారు. కార్యక్రమానికి రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షులు రామచంద్రయ్య కూడా హాజరు కావడం జరిగింది. ఈరోజు జనం అధిక సంఖ్యలో పాల్గొని బీపీ, షుగర్ రక్త పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోవడం జరిగిందనీ డాక్టర్ బాలు నాయక్, ఎం డి ,తెలిపారు, డాక్టర్ బాలు నాయక్ జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలకు ఉచిత మెగా క్యాంపులు నిర్వహించి బిపి, షుగర్ వ్యాధులకు ఉచిత మందులుఅందజేస్తున్నారు. డాక్టర్ బాలు నాయక్ మారుమూల గ్రామాల కొరకు చేపడు తున్న మెగా ఉచిత క్యాంపులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని గ్రామాల ప్రజలు డాక్టర్ బాలు నాయక్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి కట్ల రాజశేఖర్ మాదిగ



వరంగల్ ప్రతినిధి జనవరి 10 నిజం చెపుతా%శీ%వరంగల్ జిల్లా ప్రతాప్ నగర్ అంబేద్కర్ భవన్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎం ఈ ఎఫ్ మాదిగ కల మండలి మరియు అనుబంధ సంఘాల వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి సభ్యధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ హాజరై మాట్లాడుతూ జనవరి 17న మందకృష్ణ మాదిగ రాక వరంగల్ జిల్లా కేంద్రంలో డప్పులతో మహా ప్రదర్శన ఫిబ్రవరి 7న హైదరాబాదులో 1000 గొంతుల లక్ష డబ్బులతో మహాప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందిని అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మంద కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించిన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దానిలో భాగంగా మధ్య నేత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న 1000 గొంతులు లక్ష డబ్బులతో హైదరాబాదులో నిర్వహించబోయే మహా ప్రదర్శనను విజయవంతం చేయడంతో భాగంగా వరంగల్ జిల్లా కేంద్రంలో జనవరి 15న వరంగల్ జిల్లా కేంద్రంలో మాదిగల డప్పు చప్పులతో నిర్వహించబోయే మహా ప్రదర్శన విజయవంతం చేయడం కొరకై జిల్లాలోని ప్రతి గ్రామంలో నుండి మాదిగ బిడ్డలు ప్రతి ఒక్కరు డప్పును చంకన వేసుకొని రావాలని పిలుపునివ్వడం జరిగింది జనవరి 21న వరంగల్ జిల్లా ప్రాంతగిరి మండలం నుండి ప్రారంభమై మాదిగ కళాకారుల రథయాత్రను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎంఎస్పి జాతీయ నేత వేల్పుల సూరన్న మున్నూరు కాపు ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు బీరు మహేందర్ మాదిగ ఎంఎస్పి వరంగల్ జిల్లా అధ్యక్షులు కల్లెపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ జిల్లా ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు తడువుల విజయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాతర రమేష్ జిల్లా ఇన్చార్జి పల్లె మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు రాజు గోపాల్ పూర్ణయ్య రాజు సిద్దు మల్లన్న సుధాకర్ కుమార్ బిక్షపతి కిషోర్ యాకన్న సంతోష్ శ్రీధర్ అనిల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సా సాంఘిక సంక్షేమ శాఖ బాలికలు వసతి గృహాం లను ఆకస్మిక తనిఖీ...

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 10,( నిజం న్యూస్).జిల్లాలోని పెద్ద వంగర, తొర్రూరు మున్సిపాలిటీలో శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టుప్పో విస్తృతంగా పర్యటించారు, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ (బాలికలు), ప్రభుత్వ బాలికల ఉన్నత సాంఘిక సంక్షేమ శాఖ (బాలికలు ), వసతి గృహం, కాలేజ్ , మహాత్మ జ్యోతిరావు పూలే టిబిసి డబ్ల్యూ ఆర్, స్కూల్ (బాయ్స్) లలో ఆకస్మికంగా తనిఖీ చేశారు వసతి గృహాలు , కాలేజిలు పాఠశాలలోని తరగతి గదులను, వంట గదులను, స్టడీ రూమ్, స్టాక్ రిజిస్టర్, విద్యార్థులు, ఉపాధ్యాయుల, హాజరు పట్టికలను సందర్శించి తనిఖీ చేశారు, ప్రభుత్వ మెనూ ప్రకారం ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ లను రుచికరంగా ఏర్పాటు చేయాలని సూచించారు,వంటలు సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రంగా ఉండాలని సూచించారు, నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలనితెలిపారు,జిల్లాలోని ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో అన్ని వసతి గృహాలను నిత్యం తనిఖీలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు, విద్యార్థిని, విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరిచే విధంగా విద్యా బోధనలు అందించాలని సూచించారు,తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందించే డైట్ మెనూ ప్రకారం రుచికరమైన వంటకం అందించడం జరుగుతుందని, పరిశుభ్రత పరిరక్షణ పాటించాలని, వసతి గృహాలు పాఠశాలల పరిసరాల్లో సానిటేషన్ క్రమం తప్పకుండా నిర్వహించాలని,పాఠశాలు,వసతి గృహాల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రిన్సిపల్స్ క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలని, నిత్యం వైద్య పరీక్షలునిర్వహించాలని, ప్రతి విద్యార్థులను గమనిస్తూ ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సంబంధిత వార్డెన్లు ప్రిన్సిపల్ తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రమాదకరంగా రామన్నగూడెం, రాంనగర్ రహదారి



ఏటూరునాగారం జనవరి10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం,రాంనగర్ మీదుగా కమలాపురం వరకు గడిచిన సంవత్సరం వేసవి కాలంలో వేసిన తారు ,రామన్నగూడెం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ కి అమర్చిన మెయిన్ పైపు లీకేజీ తో కొన్ని నెలల నుండి నీరు లేకేజీతో అక్కడ రోడ్డు మీద పెద్ద గుంత పడి రాంనగర్ మీదుగా రామన్నగూడెం ప్రారంభంలో కరకట్ట మీదుగా రోడ్డు దిగి రావాలి అక్కడ పడ్డ గుంత అటు నుండి వచ్చే వాహనాల కు సరిగా కనపడదు అదుపు తప్పి గుంతలో పడితే ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదం జరిగే అవకాశం ఉంది ఈ విషయాన్ని గ్రామ పంచాయితీ సిబ్బంది తక్షణమే పరిష్కరించి వాహనదారులు ప్రమాదాలను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ట్రాక్టర్ బైక్ డీకొని వ్యక్తి మృతి



వేలేరు జనవరి 10(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో శుక్రవారం ఉదయం ట్రాక్టర్ డికోనడముతో బైక్ పై వెళ్లుతున్న కన్నారము గ్రామం ఇచ్చుల్లపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి సల్మాన్ రాజు రోడ్డు ప్రమాదములో తీవ్ర గాయలపాలయ్యడు.తలకు బలంగా దెబ్బ తగలడంతో అక్కడ స్థానికులు 108కు పిర్యాదు చెయ్యగ అంబులెన్సులో వరంగల్ ఎంజీఎంకు ఆసుపత్రికి తరలించారు.అనంతరం ప్రమాదములో గాయపడ్డ సల్మాన్ రాజు వయస్సు 45 సంవత్సరాలు మరణించారు. అతనికి ఒక కుమార్తె ఉంది,ఈ కేసు భీమదేవరపల్లి మండలం ఎస్సై సాయిబాబా పోస్టుమార్టం జరిపించి కేసు నమోదు చేశారు.

# కన్నుల పండుగగా సాగిన సీతారామచంద్రస్వాముల శోభాయాత్ర



ఏటూరునాగారం (రామన్నగూడెం) జనవరి 10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రామన్నగూడెం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వాముల ఆలయంలో శుక్రవారం రోజున నిర్వహించిన ముక్కోటి ఏకాదశి వేడుకలు అంగరంగ వైభోవంగా జరిగాయి.పురోహితులు పుల్లయ్య చార్యుల సమక్షంలో ఉదయం 6 గంటల నుండి అభిషేకాలు నిర్వహించగా భక్తిశ్రద్ధలతో వచ్చిన భక్తులు స్వామి వారి అభిషేక కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీర్వాదం పొందారు.భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం అంత రామ స్మరణతో మార్మోగింది. అనంతరం సాయంకాలం ఉత్సవ విగ్రహాలను శోభాయాత్ర గా డప్పు చప్పులతో,కోలాటాలు నడుమ తీసుకెళ్లగా గ్రామస్థులు కొబ్బరి కాయలు కొట్టి ,హారతి పత్తి దీవెనలు పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కారం పోశాలు, అయ్యప్ప స్వాముల సంఘం గురుస్వామి అల్లి శ్రీనివాస్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బొల్లే ఆదినారాయణ,మాజీ సర్పంచ్ దొడ్డ కృష్ణ, కమిటీ సభ్యులు బండారి నర్సింహులు, తదితరులు ఉన్నారు.

# సంస్థ గత ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిని పొల్లు పొల్లు ఓడ కొట్టాలి

**- ఎమ్మెల్యే మందుల సామెల్**



తుంగతుర్తి, జనవరి 10 నిజం చెపుతాం రాష్ట్రంలో కులవృత్తుల ప్రోత్సాహానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గీతకార్మికుల రక్షణ కోసమే కాటమయ్య రక్షణ కిట్లు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని , రావణ సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపిలను పొల్లు పొల్లుగా వడ గొట్టాలని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ వ్యాప్తంగా 275 మంది కల్లు గీత కార్మికులకు మంజూరైన కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రైతుబిడ్డ అని, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో సీఎం రేవంత్‌రెడ్డికి అవగాహన ఉందన్నారు. గీత కార్మికులకు రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కార్మికులను గుర్తించి వారికి ప్రభుత్వం కిట్లు అందజేస్తుందన్నారు. గీత కార్మికులకు ప్రమాద బీమా కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్ గ్రేసియా చేయల్లిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని తెలిపారు. నాటి ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు నాలుగు సార్లు మాఫీ చేస్తే, నేడు ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.2 రెండు లక్షలు ఏకధాటిగా ఒకేసారి రైతు రుణ మాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అన్నారు. ప్రతి ఒక్కరు సర్వాయి పాపన్న వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ముందుకు కొనసాగాలని కోరారు. ఎస్సారెస్పీ కాల్వ ద్వార నీళ్లను తుంగతుర్తికి తీసుకొచ్చిన ఘనత బి.యన్.రెడ్డిది అన్నారు. నన్ను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించిన ఈ నియోజకవర్గ ప్రజల రుణాన్ని తీర్చుకోలేనిది అన్నారు. ఈ ప్రభుత్వం నికార్జన ప్రజాప్రభుత్వం, ఆశిస్తూ పాలనపై ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిందని ఈ నియోజకవర్గాన్ని అన్ని సంఘాల్లో అభివృద్ధి చేయడానికి నా సాయి శక్తులకు చేస్తానని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పొల్లు.. పొల్లు, నుజ్జు.. నుజ్జుగా ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, నూతనకల్ సింగిల్ విండో చైర్మన్ జయసుధ,తహసిల్దార్ పి. దయానంద్,జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జి.అనసూర్య, ఎంపీడీవో శేషు కుమార్, బిసి వెల్ఫేర్ అసిస్టెంట్ ఆఫీసర్ గామయ్య, ఎక్సైజ్ సీఐ రజిత, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్,నల్లు రాంచంద్రా రెడ్డి,రేగటి రవి,దాసరి శ్రీను, రేగటి వెంకటేష్, గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపూరి శ్రీకాంత్ గౌడ్,తుంగతుర్తి పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, ఎక్సైజ్ సిబ్బంది,వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

# ఇందిరమ్మ ఇంటి నమూనా మోడల్

**- స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన.**



గార్ల,జనవరి10,నిజం న్యూస్:- స్థానిక గార్ల మండల ఎంపీడీవో ఎదుట, ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణాన్ని జనవరి 10 న, శంకుస్థాపన చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా గార్ల మండల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తాహసిల్దార్ రవీందర్ ఎంపీడీవో మంగమ్మ, సిఐ, రవికుమార్. తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలను కూడా ఎమ్మెల్యేకు అందజేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య, గార్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనియాకుల రామారావు, మండల కాంగ్రెస్ అధినేత, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజీ ఎంపీపీ వెంకట్ లాల్, గార్ల మండల కాంగ్రెస్ నాయకులు, గుండా వెంకటరెడ్డి,బి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరంలబ్ధిదారులకు 24 చెక్కులను పంపిణీ చేశారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాతనే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

**- లకావత్ యాకు నాయక్, సర్పంచుల ఫోరం మండల మాజీ ఉపాధ్యక్షులు**



తుంగతుర్తి జనవరి 10 నిజం చెపుతాం గత ప్రభుత్వ హాయంలో గ్రామ పంచాయతీల్లో పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించాలని మండల సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు లాకావత్ యాకు నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ దేశానికి గ్రామాలు పట్టుకొమ్మల లాంటివని ప్రభుత్వాలు చెబుతుంటాయి కానీ వాటి వ్యవస్థను పట్టించుకోవడంలో విఫలమయ్యాయని అన్నారు. అలాంటి గ్రామ పంచాయతీలకు గత సంవత్సరం నుండి ఒక్కొక్క గ్రామ పంచాయతీకి పల్లెప్రకృతి వనాలు,క్రీడా ప్రాంగణం, స్మశానవాటికలు, డంపింగ్ యార్డు,వీధి దీపాల నిర్వహణ,ట్రాక్టర్ నిర్వహణ,సీసీ రోడ్డు, డ్రైనేజీ, మిషన్ భగీరథ, స్మశానవాటికలో బోర్ మోటార్, పారిశుద్ధ్య పైపుల లీకేజీ మరమ్మతుల పనుల యం.బి రికార్డు చేసుకొని ఉన్నప్పటికీ పనులపై పెండింగ్ లో బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. గత సర్పంచులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే ప్రభుత్వం సర్పంచి ఎన్నికలు నిర్వహించాలని లేనిచో గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర వ్యాప్తంగా అడ్డుకుంటామని ఆయన అన్నారు. గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధిపథంలో నడుస్తాయన్నారు.

# అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల నిర్వహణ



కోదాడ, జనవరి 10 (నిజం చెపుతాం) కోదాడలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. సురేష్ కుమార్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కనుమరుగైపోతున్న వివిధ పండగల విశిష్టతను భారత గ్రామీణ సంప్రదాయాలను నేటి తరం వారికి అందించాలని కళాశాలలో ఈ సంబరాలను నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా ఈ సంబరాలు గోపూజతో ప్రారంభించామన్నారు. గంగిరెద్దు వారు చక్కగా అలంకరించిన గంగిరెద్దులతో కళా విన్యాసాలు ప్రదర్శించారు. ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దుల బండి పై విద్యార్థులు సరదాగా కళాశాల ప్రాంగణంలో తిరిగి మధురానుభూతి పొందారు, సంక్రాంతి ప్రత్యేక ఆకర్షణగా హరిదాసు వారు తమ హరికథ భాగంగా శ్రీకృష్ణుని గురించి వివరించారు. బుర్రకథ సంక్రాంతి విశిష్టను మరియు భారతంలోని ఘట్టాలు చక్కగా వివరించారు. సంక్రాంతి అనగానే ముగ్గులు మరియు ప్రత్యేక వంటకాలు ఇందులో భాగంగా విద్యార్థులు చక్కని రంగవల్లులు ప్రత్యేక అలంకరణలో రంగురంగుల ముగ్గులు వేశారు. అరిసెలు, సకినాలు వివిధ రకాల లడ్డూలు, బూరెలు, పొంగలి, జంతికలు, పులిహోర లాంటి వివిధ రకాల వంటకాలు కత్తెర పొయ్యి పై చేసి ప్రదర్శన నిర్వహించారు. తదుపరి వీటి రుచులను ఆస్వాదిస్తూ తమ అనుభూతిని విద్యార్థులు పంచుకున్నారు. పతంగులు ఎగరవేయడం, తొక్కుడు బిళ్ళ, గోలీల ఆట, కర్ర బిళ్ళ లాంటి వివిధ రకాల గ్రామీణ ఆటలతో కళాశాలలో విద్యార్థులు సరదాగా గడిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సంబరాలలో ప్రతినిధులు, జైపాల్ రెడ్డి, కె. పాండురంగ ప్రసాద్, భూపతిరావు వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

# నిజం చెపుతాం న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎండి రెహానబేగం



హుజూర్ నగర్ జనవరి 10 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎండి .రెహన బేగం టీచర్స్ తో కలిసి హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో 2025 నూతన సంవత్సర నిజం చెపుతాం న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించినారు అదేవిధంగా ప్రిన్సిపాల్ ఎండి రెహానబేగం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై వెలికితీయడంలో ముందున్న ఏకైక తెలుగు దినపత్రిక నిజం చెపుతాం న్యూస్ అని ప్రిన్సిపాల్ ఎండి. రెహన బేగం అన్నారు అదేవిధంగా ప్రజా సమస్యలపై ప్రత్యేక కథనాలతో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తుందని సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండి .రెహానబేగం మరియు టీచర్స్ ఎం. సునీత. ఎం. పుష్పారాణి యు. నాగరాణి. ఏం. స్వప్న. జి భవాని మరియు నిజం చెపుతాం న్యూస్ పేపర్ హుజూర్ నగర్ ప్రతినిధి బండి నాగేశ్వరరావుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# లోకబాంధవుడిగా కీర్తిగాంచి విశ్వ మానవాళికి ప్రేమతత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు

**- కోదాడ మండలం కూచిపూడి గ్రామంలో నూతన చర్చిని ప్రారంభించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**





కోదాడ రూరల్ న్యూస్ కూచిపూడి, జనవరి10 ( నిజం చెపుతాం)లోకబాంధవుడిగా కీర్తిగాంచి విశ్వ మానవాళికి ప్రేమతత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు ఏసుప్రభు అని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గారు అన్నారు. శుక్రవారం కోదాడ మండలంలోని కూచిపూడి గ్రామంలో నూతన చర్చిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... కరుణ, ప్రేమ, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు అన్నారు. మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారు. ప్రపంచానికి త్యాగం, శాంతి, ప్రేమ సందేశాలను ఆచరణాత్మకంగా అందించిన ఆ ప్రభువు పలుకులు ఆచరణీయం. ఈర్ష్యాద్వేషాలు, కుట్రలు, కుతంత్రాలు, ద్రోహచింతన విడనాడాలన్న క్రీస్తు వాక్యము శ్రేయోదాయకం అని ఆయన తెలిపారు. ప్రజలందరికీ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ఉండాలని, అంతులేని ఆనందాన్ని, సంపదను ప్రసాదించాలని ఏసుక్రీస్తును ప్రార్థిస్తున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, కూచిపూడి మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు, పాస్టర్ లాజర్ పౌల్, కూచిపూడి తండా మాజీ సర్పంచ్ బాబు రావు, మండల నాయకులు వెంకట నారాయణ , గ్రామ నాయకులు సాయి , మట్టయ్య,కొటయ్య,దేవయ్య , పాస్టర్ వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టీ షర్టు పంపిణీ కార్యక్రమం




హుజూర్ నగర్ జనవరి 10 నిజం చెపుతాం న్యూస్ఉ పాధ్యాయుడు అంటే కేవలం బోధనకే పరిమితం కాకుండా సామాజిక దృక్పథంతో తాను పనిచేస్తున్న పాఠశాల పట్ల పిల్లల పట్ల ఆ చంచలమైన ప్రేమను కలిగి ఉండటం అభినందనీయమని మండల విద్యాధికారి శ్రీ సైదా నాయక్ పూర్వ ప్రధానోపాధ్యాయులు అంకతి అప్పయ్య అన్నారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరక్కాయల గూడెం విద్యార్థులకు తన తండ్రిగారైన స్వర్గీయ రామినేని నర్సయ్య జ్ఞాపకార్థం రామినేని వీరస్వామి క్రీడా దుస్తుల్ని బహుకరించారు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి తల్లిదండ్రులు గర్వపడే స్థాయిలో ఉండాలని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు ప్రతి ఒక్కరూ బడి మనదే బాధ్యత మనదే అన్న దృక్పథంతో పనిచేసే ప్రభుత్వ విద్యారంగం వికసిస్తుందని పేర్కొన్నారు రామినేని వీరస్వామి గారికి పాఠశాల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## జిల్లా మంత్రిని కలిసిన మలిదశ ఉద్యమకారులు



తుంగతుర్తి జనవరి 10 నిజం చెపుతాం మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గౌరవపూర్వకంగా కలవడం జరిగింది ఉద్యమకారులను గుర్తించాలి ప్రతి ఉద్యమకారునికి 250 గజాల స్థలాన్ని స్థలం ఇస్తూ ఇంటిని నిర్మించాలి ఉద్యమకారులకు సముచిత రీతిలో అందజేయాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు మల్లేష్ నేత స్వర్గం మల్లయ్య ఎనగందుల సంజీవ సోమయ్య వెంకన్న రాజు తదితరులు పాల్గొన్నారు

## దిర్శించర్ల గ్రామంలో ఎన్.ఆర్.ఈజీ.ఎస్ .ఫండ్10 లక్షల రూపాయలనిధులతో సి.సి. రోడ్లు మంజూరు

**- సి.సి .రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన .**
**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతంవెంకటరెడ్డి.**

నేరేడుచర్ల జనవరి 10, (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి మాజీ జెడ్పిటిసి రాపోలు మార్కెట్ వైస్ ఛైర్మెన్ సురేశ్రెడ్డి కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర భారీ నీటి పారుదల మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మండలంలో వివిధ గ్రామాల లో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి 70 లక్షల రూపాయలు నిధులు మంజూరి చేయడం జరిగింది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని గ్రామాల మౌలిక సదుపాయాల లక్ష్యమే రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి నిరంతరం అభివృద్ధి సంక్షేమమే తన ధ్యేయంగా పనిచేస్తూ రాష్ట్రంలోనే అభివృద్ధిలో హుజూర్నగర్ ప్రథమ స్థానంలో నిలిపే విధంగా మంత్రి ఉత్తమ్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ .ఈ ప్రదీప్ గ్రామ పార్టీ అధ్యక్షులు మోదాల వెంకట సైదులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగపాటి సైదిరెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్ బుర్రి శ్రీను, అంకుష్, జలీల్, గంట సైదులు,రాపోలు అబ్రహం ,వంశీ గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## ముక్కోటికి భక్తులతో పోటెత్తిన దేవాలయాలు




నేరేడుచర్ల జనవరి 10, ( నిజం చెపుతాం న్యూస్):ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని నేరేడుచర్ల మండలంలోని పట్టణం పరిధిలోని పలు దేవాలయాలు కిటకిటలాడాయి శుక్రవారం తెల్లవారుజామున నుండి ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా వణికించే చలిని సైతం లెక్కచేయకుండా తల స్నానాలు చేసి ఆలయాలకు చేరుకున్న భక్తజనులు భక్త పారవశ్యంతో మునిగిపోయారు మండలంలోని దర్శించర్ల గ్రామంలో వేంచేసి ఉన్న పురాతనమైన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మరియు శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం గావించి భక్తజనులకు స్వామి అమ్మవార్ల దర్శనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు అన్నం బోట్ల ఫణి కుమార్ శర్మ గావించి కోరిన కోర్కెలు భక్తులకు తీర్చాలని అంతా శుభం కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అర్చకులు అన్నం బొట్ల ప్రణయ్ కుమార్ శర్మ నల్లూరి శ్రీనివాసాచార్యులు నల్లూరి పురుషోత్తమాచార్యులు ఆలయ కమిటీ చైర్మన్ లు చెన్నబోయిన నవీన్ తాళ్లూరి లక్ష్మీనారాయణ సభ్యులు వేముల నాగయ్య బండి సతీష్ కుమార్ దేవరశెట్టి నాగేశ్వరరావు గెల్లి యోగానందం గెల్లి లక్ష్మీ నరసింహారావు జూలూరు అశోక్ తాళ్లూరి శ్రీనివాస్ మహిళా భక్తులు గ్రామ భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఎన్. ఉత్తంపద్మావతి రెడ్డి కొల్లపూడి యశ్వంత్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు



హుజూర్ నగర్ జనవరి 10 నిజం చెపుతాం న్యూస్ ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్టిమేషన్ కమిటీ చైర్ పర్సన్ కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తం పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కోలపూడి యోహాన్ చిన్న కుమారుడు కోలపూడి యశ్వంత్ (బిట్టు) జన్మదిన వేడుకలు అమ్మ పద్మావతి రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి అమ్మ దీవెనలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న. కోల్లపూడి జ్యోతి యోహాన్. కోల్లపూడి మనోజ్ కుమార్ పాల్గొన్నారులి

## కోదాడలో విజయ టెక్స్ టైల్స్ ప్రారంభం

**- నాణ్యతతోనే వ్యాపారానికి వన్నె కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



కోదాడ, జనవరి 10 (నిజం చెపుతాం)వినియోగదారులకు నాణ్యతతో కూడిన సేవలందించినప్పుడే వ్యాపారానికి వన్నె తీసుకొస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన విజయ టెక్స్ టైల్స్ షోరూంను వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ నుంచి హైదరాబాద్, విజయవాడ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా కోదాడ పట్టణంలోనే అందరికీ అందుబాటులో ఉండేలా ఆకర్షణీయమైన డిజైన్ల వస్త్రాలతో ఏర్పాటుచేసినందుకు నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. నమ్మకంతో, నాణ్యమైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డాక్టర్ సుబ్బారావు, చిలకమూడి విజయ్ కుమార్, శ్రీనివాసరావు, విశ్వేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావు, రామినేని లక్ష్మీనారాయణ, చిలకమూడి రవి కిరణ్, సుంకరి బిక్షం, ధనుంజయ రావు, మల్లేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మాధక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



నేరేడుచర్ల జనవరి, 10 ( నిజం చెపుతాం న్యూస్): నేటి యువత మాధక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, కష్టపడి చదవి ఉన్నత స్థాయికి చేరుకోవాలని నేరేడుచర్ల ఎస్సై రవిందర్ నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఫినాకిల్ స్కూల్లో సైబర్ నేరాలపైన, మాధక ద్రవ్యాలు, రోడ్డు ప్రమాదలపైన పోలీస్ కళాజాతతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ –ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదలపై, సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంకేతిక రంగం ఎంతో అభివృద్ధి చెందుతుందని, అయిన కొంత మంది మూడనమ్మకాలను నమ్ముతున్నారని అన్నారు. రోజు రోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కోరారు. బ్యాంక్కు సంబంధించిన లావాదేవీలు, ఏటీఎం కార్డ్, ఓటిపి వివరాలు ఇతరులు తెలపవద్దని అన్నారు. ఏదైన సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్కు ఫిర్యాదు చేయాలని కోరారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అతివేగంగా వాహనాలను నడపవద్దని అన్నారు. కార్యక్రమంలో ఫినాకిల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ మధార్, పోలీస్ సిబ్బంది నాగరాజు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురు లింగం, నాగార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీ లు పౌస్టికహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం

**- హుజూర్నగర్ సీ.డీ.పీ.ఓ .వెంకటలక్ష్మి..**



నేరేడుచర్ల,జనవరి 10 ( నిజం చెపుతాం న్యూస్): గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌస్టికహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని హుజూర్నగర్ సీడీపీఓ వెంకటలక్ష్మి అన్నారు. పోషన్ అభియాన్లో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు నిర్వహించిన శ్రీమంత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గర్భిణీ అని తెలియగానే వెంటనే అంగన్వాడీ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకొని మంచి పోషక విలువల కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో సరిపోను విశ్రాంతి, శారీరక వ్యాయమం అవసరం అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు కొదమగుండ్ల సరిత, స్కూల్ టీచర్, మాధూరి, శిరీష, అంగన్వాడీ టీచర్లు ప్రీతి, అన్నమ్మ, ఆశా కార్యకర్త విజయ రాణి, గర్భవతులు, బాలింతలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గరుడవాహనపై వేంచేసిన నారాయణుడు



హుజూర్ నగర్ జనవరి 10 నిజం చెపుతాం న్యూస్ స్థానిక శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ముక్కోటి ఏకాదశి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రాతఃకాలంలోనే భక్తుల గోత్రనామాలతో విష్ణు సహస్రం,గోదా, రామానుజాష్టోత్తరాలు చేశారు. తిరుపావైని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. తదుపరి పెద్ద గరుడ వాహనంపై సీతా లక్ష్మణ సమేత రామచంద్రస్వామి వారిని అధిష్టింప చేసి ఉత్తర ద్వార%శీ% దగ్గరకు చేర్చారు. ఉత్తరద్వారాన్ని మామిడి, పూలమాలలతో అలంకరించి, పట్టు వస్త్రాలతో తెర ఏర్పాటు చేశారు. తదుపరి స్వామి వారి వాహనాన్ని భక్తులే బోయిలుగా ఉత్తర ద్వారం దగ్గరికి చేర్చారు. పురాతన కాలం నుండి కూడా ఈ దేవాలయం ఉత్తర దిశలో నిర్మించి ఉండడం ఒక గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది.ధూప దీప నైవేద్యాలు సమర్పించి, మేళతాళాల నడుమ స్వామివారి దర్శనాన్ని భక్తులు చేసుకున్నారు. అలవైకుంఠ పురం నుండి నారాయణుడు విచ్చేసిన అద్భుత దృశ్యాన్ని అర్చకులు ఆవిష్కరింపజేశారు. వేలాది గా వచ్చిన భక్తులు క్యూ లైన్ లో స్వామిని దర్శించుకున్నారు. మహిళలు మంగళహారతులతో దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. స్వామిని కనులారా దర్శించుకోవడానికి భక్తులు పోటీపడ్డారు. సాయంత్రం దాకా భక్తుల వరవడి కొనసాగుతూనే ఉంది. దేవాలయం ఈ. ఓ గుజ్జుల కొండారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి సమితి సభ్యులు గుండా రమేష్, నందయ్య బెల్లంకొండ సైదులు గౌడ్ మహిళలు వెన్న పద్మ ,వంకాయల పద్మ, భారత, పిచ్చమ్మ, అర్చకులు నరసింహ చార్యులు, భాస్కరా చార్యులు, మురళీ కృష్ణమా చార్యులు జగన్నాథచార్యులు, వెంకట నరసింహ చార్యులు మొదలగు వారు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధి లక్ష్యం

**- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి**

కోదాడ, రూరల్ న్యూస్ జనవరి 10 (నిజం చెపుతాం)అనంతగిరి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి పాల్గొన్నారు వాయిలసింగారం లో యమ్ జిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ 20లక్షలతో గ్రామపంచాయతీ భవనం కు శంకుస్థాపన అదేవిధంగా యమ్ జి ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ 12లక్షలతో అంగన్వాడి భవనం శంకుస్థాపన అదేవిధంగా అమీనాబాద్ లో యమ్ జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు రూ 12 లక్షలతో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేసినారు. వారు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి లక్ష్యం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,సూర్యాపేట జిల్లా గ్రంధాల చైర్మన్ వంగవీటి రామారావు, అంనతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి , మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులు పోటీలు అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో

**- ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించిన స్కూల్ ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి.**



నేరేడుచర్ల జనవరి 10, (నిజం చెపుతాం న్యూస్): ప్రతి ఒక్కరూ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని నేరేడుచర్ల శ్రీ అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ అలక సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. మన పూర్వీకులు మనకు అందించిన గొప్ప సంపద సంస్కృతి సంప్రదాయాలని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆదినారాయణ శ్రీనివాస్ రెడ్డి రవీందర్ రెడ్డి వీరాంజనేయులు నాగరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బూరుగడ్డ దేవాలయంలో సుప్రభాత సేవా కార్యక్రమం



హుజూర్ నగర్ జనవరి 10 నిజం చెపుతాం న్యూస్ ధనుర్మాసం 26వ రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ ఆరాధన మంజలి ఉత్సవం లో బాగంగాశ్రీగోధా అమ్మవరి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకములు తదుపరి సేవకలం, 26వ పాసుర పఠనం తాత్పర్య అర్థము తదుపరి ఆరగింపు మంగళా శాసనము. తీర్థ ప్రసాదా వినియోగం జరిగినదిలిఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య. తిపిరిశెట్టి హరీష్ కుమార్. మేరిగా కవిత. వేముల నరసింహారావు. కోల కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు. మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీలక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు. మంత్రి ప్రగడ వెంకటేశ్వరరావు, యరగాని గురవయ్య, యరగాని గోపాలం, యరగాని పూర్ణ, సురభి సైదులు, మట్టపల్లి, శ్రీనివాస్, లింగయ్య,ముడుంబై లక్ష్మి, పుష్ప. విజయలక్ష్మి, సంధ్యారాణి విజయ, సరితరుక్మిణి సక్కుబాయమ్మ, యలమంచమ్మ, మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు పాల్గొన్నారు

## మణుగూరు రెవెన్యూ శాఖలో పర్మినెంట్ భూ సర్వేయర్ ను నియమించాలి




**- ఆదివాసి సంక్షేమ పరిషత్ సోలం హరి శంకర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జనవరి 10 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో జరిగిన ఆదివాసి సంక్షేమ పరిషత్ మణుగూరు మండల సమావేశంలో మండల అధ్యక్షులు సోలం హరి శంకర్ మాట్లాడుతూ మణుగూరు రెవెన్యూ శాఖలో పర్మినెంట్ భూ సర్వేయర్ లేక మణుగూరు మండల రైతు భూ సమస్యలు ఎక్కడివి అక్కడే పరిష్కార మార్గం లేక ఆగిపోయాయి. రోజులు తరబడి రెవెన్యూ శాఖ చుట్టు తిరుగుతున్న రైతుల భూ సమస్యలు పట్టించుకునే అధికారి లేకుండా పోయింది. రైతులు తమ భూ సమస్యలు రెవెన్యూ శాఖ వారికి తెలియజేయగా వారు భూ సర్వేయర్ గారు లేరు రేపు వస్తారు మాపు వస్తారు అని రోజులు నెలలు తరబడి రెవెన్యూ శాఖ చుట్టు రైతులు తెప్పించుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సర్వేయర్ పినపాక, కరకగూడెం, మణుగూరు, మూడు మండలాలకు ఒకరే విధులు నిర్వహిస్తున్నారు. దీనివలన సర్వేయర్ ఏ మండలానికి ఎప్పుడు వస్తారో, తన విధులు నిర్వహిస్తాడో రైతులు తమ భూ సమస్యలు పరిష్కరిస్తారో రైతులకు తెలియక అయోమయ పరిస్థితికి గురవుతున్నారు.కావున మణుగూరు మండల రెవెన్యూ శాఖలో పర్మినెంట్ భూ సర్వేయర్ నియమించి రైతుల భూ సమస్యలు పరిష్కరించే దిశగా సంబంధించిన అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మడి రమేష్ కార్యదర్శులు గోగ్గల కోటి కంగల ప్రవీణ్, మడకం ప్రవీణ్ గనిబొయిన రాము మరియు తదితరులు పాల్గొన్నారు.



## అంధకారంలో.. తిప్పాపురంగ్రామం..

**- పట్టించుకోని పంచాయతీ అధికారులు..**



చర్ల జనవరి 10( నిజం న్యూస్ ) వీధిలైట్లు లేక అటవీ ప్రాంత గిరిజన తిప్పాపురం గ్రామం అంధకారంలో మగ్గుతోంది. నెల రోజులుగా గ్రామంలో వీధిలైట్ల వెలుగు కరువైపోయింది. చీకట్లో రోడ్లపై నడవాలంటే విశ్వసర్పాలు. తేలు. తిరుగుతూ ఉండటంతో ప్రజలు భయపడుతున్నారని మాజీ సర్పంచ్ కారం కన్నారావు తెలిపారు. పంచాయతీ అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో విద్యుత్ దీపాలు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## భద్రాచలంలో వైభవంగా ఉత్తర ద్వార దర్శనం వేడుక



భద్రాచలం జనవరి 10 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వేకువజామున...! అమృత ఘడియల సమయాన...! వైకుంఠ రాముని దర్శనం కోసం నిరీక్షిస్తున్న వేళ...! రామాలయ ఉత్తర ద్వారం ఒక్కసారిగా తెరుచుకుంది...! ఘల్లు ఘల్లు మంటూ గంటల సవ్వడి...! పండితుల వేదగోష సందడి...! సాంబ్రాణి పొగల ఘుమ ఘుమలు...! గరుడ వాహనంపై భద్రగిరి రాముడు...!గజ వాహనంపై సీతమ్మవారు సాక్షాత్కారం...! ఈ అద్భుత సన్నివేశాన్ని వీక్షించిన భక్తజన హృదయాలు ఉప్పొంగాయి...!ఇది భద్రగిరినా...!? వైకుంఠమా..!? అంటూభక్తులుసంభ్రమాశ్చర్యాలు...! శ్రీరామ జయరామ అంటూ దిక్కులు పిక్కటిల్లెలా భక్తుల కరతాల ధ్వనులు...!భద్రాచలం దివ్య క్షేత్రంలో శుక్రవారం తెల్లవారుజామున నిర్వహించిన ముక్కోటి ఉత్తర ద్వార దర్శనం వేడుక అంగరంగ వైభవంగా జరిగిందివేడుక సాగింది ఇలా ద్రాచలంశ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలో జరుపుతున్న శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయన మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఉదయం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం వేడుక జరిగింది. పవిత్ర పావన గౌతమి నదీ తీరం నుంచితెల్లవారుజామునే అర్చక స్వాములు తీర్థ బిందెను తీసుకొచ్చారు. ఆలయ సంప్రోక్షణ జరిగింది. స్వామివారికి ఆరాధన, ఆరాగింపు నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా స్థానిక తహసిల్దార్ కు ఆలయ మర్యాదలు చేశారుగరుడ వాహనంపై శ్రీరామచంద్రుడు, గజ వాహనంపై సీతమ్మవారు, హనుమత్ వాహనంపై ఆంజనేయ స్వామి వారు, మరికొన్ని వాహనాలపై ఆండాలు అమ్మవారు, ఆల్వార్లను ఊరేగింపుగా ఉత్తర ద్వారం వద్దకు తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఉత్తర ద్వారం వద్దకు చేరుకొని స్వామివారి దర్శనం కోసం వేచి చూస్తున్నారు. ఈలోగా ఘల్లు ఘల్లు మంటూ గంటలు మారుమోగుతుండగా, భాజా భజంత్రీల సందడి, వేద పండితుల మంత్రోచ్చారణలు మిన్నంటుతుండగా ఒక్కసారిగా ఆలయ ఉత్తర ద్వారం తెరుచుకుంది. స్వామి వారిని వీక్షించిన భక్తులు తన్మయానికి లోనయ్యారు. శ్రీరామ జయరామ అంటూ భక్తులు ఆధ్యాత్మిక సంద్రంలో ఓలలాడారు. వేద పండితులు,అర్చక స్వాములు ఈ సందర్భంగా విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, తిరువారాధన, వేద విన్నపం, శ్రీరామ సంపుటి పట్టించారు. భక్తులకు హారతులు ఇచ్చారు. ఆధ్యాంతం ఈ వేడుకను కనులారా తిలకించిన భక్తులు పునీతులయ్యారు. తదుపరి శ్రీ సీతారామచంద్రస్వామి వారిని ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఐటిడిఏ పిఓ బి. రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, రామాలయంకార్యనిర్వహణాధికారి రమాదేవి, భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, అర్చకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ దళితులను కొండ గిరిజనులుగా గుర్తించాలి

**- అల్లాడి పాల్ రాజ్ డిమాండ్.**



భద్రాచలం జనవరి 10 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక అయ్యప్ప కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం డేగల శివ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ...ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తున్న దళితుల్ని కొండ గిరిజనులుగా గుర్తించి వారికి అన్ని రకాల హక్కులను, అవకాశాలు ప్రభుత్వం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వందల ఏళ్లుగా దళితులు కాయా కష్టం చేస్తూ శ్రమజీవులుగా గిరిజనులతో పాటు జీవిస్తున్న దళితుల్ని కొండ గిరిజనులుగా ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఏజెన్సీ దళితులను కొండ గిరిజనులకు గుర్తించేంతవరకు ప్రభుత్వంపై ఏజెన్సీ దళితులు ఏకతాటిపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మన మహానాడు నాయకులు హుస్సేన్ ,శ్యాము, దెగల వంశీ, సాయి తేజ , శ్రీశాంత్,ప్రభాకర్, బర్ల రామకృష్ణ, సామేలు,ఏసు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ కాలనీ ఇల్లు మంజూరు చేయాలి

**- కొత్త పెన్షన్లు వెంటనే ఇవ్వాలి**

**- సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్**

తిరుమలాయపాలెం జనవరి 11 నిజం చెబుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండలం మేడిద పల్లి గ్రామంలో సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం వేగనాటి మంగతాయి అధ్యక్షతన జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పాల్గొని ప్రసంగించారు రమేష్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరూ కాలనీ పక్కా ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని వారందరికీ వెంటనే కాలనీ పక్కా ఇల్లు మంజూరు చేయాలని మండలంలో పెన్షన్ల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకొని పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికైనా కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ధరణి కోసం పట్టా పుస్తకాలు భూమి సమస్యల కోసం ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని సాదాబైనా మనం వెంటనే వేసి భూమి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు అనంతరం మండల కార్యదర్శి వర్గం ను ఈరోజు ఎన్నుకున్నారు కార్యదర్శివర్గ సభ్యులుగా కొమ్ము శ్రీను అంగిరేకుల నరసయ్య పద్మనాభుల సుధాకర్ వేగినాటి మంగతాయి బిగి రమేష్ కొత్తపల్లి వెంకన్న దాసరి మహేందర్ తుళ్లూరు నాగేశ్వరరావు 9 మందితో మండల కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం డివిజన్ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు బసీరుద్దీన్ కొలిచలం స్వామి బండారి సైదులు మాచర్ల రాజశేఖర్ దిండు మంగపతి నర్సుల వెంకటేష్ తంగేళ్ల రమేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యుడిగా కొత్తపల్లి వెంకన్న,ఎగినాటి వెంకట్రావు, పులకన్



వెంకట నరసయ్య దొడ్డలింగస్వామి కోట ఉపేందర్ రెడ్డి కోడి లింగయ్య గోపోజ్ రవి రమేష్ చిట్టి వెంకటరెడ్డి మోర ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా విశ్వ హిందీ భాషా దినోత్సవం వేడుకలు



భద్రాచలం జనవరి 10 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ లో శుక్రవారం విశ్వ హిందీ దినోత్సవ వేడుకలనుఘనంగానిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకి కళాశాల హిందీ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ టి. .అరుణకుమారి, హిందీ అధ్యాపకులు షెహనాజ్ ఖాన్ అధ్యక్షత వహించగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి .పద్మ మాట్లాడుతూ.. హిందీ భాష గొప్పతనం జాతీయ భాషగా గుర్తింపు ప్రపంచవ్యాప్తంగా హిందీ భాషాభివృద్ధిని గురించి వర్ణించారు. ఈ సందర్భంగా హిందీ విభాగం అధ్యక్షరాలు డాక్టర్ టి. అరుణకుమారి హిందీ భాష ప్రాముఖ్యత హిందీ భాష నేర్చుకోవడం వల్ల కలిగే ఉద్యోగ అవకాశాలను సవివరంగా తెలియజేశారు. అనంతరం పలువురు విద్యార్థులు హిందీ ఆవశ్యకత మరియు విశ్వభాషగా హిందీ రూపాంతరం చెందిన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో హిందీ విద్యార్థులు అనూష మరియు పార్వతి హిందీ దేశభక్తి గీతానికి నృత్యం చెయ్యగా ఈ సదస్సులో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదస్సులో డి.రమేష్, డాక్టర్ కొండలరావు, డాక్టర్ స్వరూప రాణి, పారెల్లి శ్రీనివాస్, రాంబాబు, డాక్టర్ శ్రీదేవి, దీపిక, విమల, లీల సౌమ్య, కావ్య, పర్వీన్, రమేష్ , శ్రీనివాస్, పవన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కమ్మ మహాజన సంఘము ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ జనవరి 10 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మణుగూరు కమ్మ మహాజన సంఘము ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలు లో భాగంగా కమ్మవారికి మణుగూరు మండల సంఘం మహిళా సభ్యులు కు ముగ్గులు పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి జడ్జీలు గా మణుగూరు గవర్నమెంట్ టీచర్స్ గీత ,ప్రభావతి మరియు కుడితిపూడిమాధవి పాల్గొన్నారు .మొదటి బహుమతి 3116/పెంట్యాల ప్రియాంకద్వితీయ 2116/ బహుమతి.తమ్మినేని.శ్రావణి 1116/మూడోవ బహుమతి.యలమాటి. హరిణి లు విజేతలు గా నిలిచారుమరియు సంఘం నూతన క్యాలెండర్ ను చాగంటి .కృష్ణమూర్తి చేతులు తో ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమం లో సంఘం పెద్దలుతుళ్ళూరి బ్రహ్మయ్య పోశం నరసింహారావు , కరివేదవెంకటేశ్వరావు నెల్లూరి .నరసింహారావు కుడితిపూడి వెంకటేశ్వరావు లు ముఖ్యా అతిథులు గా పాల్గొన్నారు. మరియు సంఘం సభ్యులు, అ ద,ు య క్ష ు ం డ ు . ఉ ప్ ప ల పా టి .



వెంకటంబాబుకార్యదర్శి.యాలమాటి.పూర్ణచంద్రరావు ,కోశాధికారి.మేదరమెట్ల .యాదగిరి పుచ్చకాయ శంకర్. వీరపనేని.చెన్నకేశవ రావు పోశం.భాస్కర్ఉపాధ్యక్షులు. ఉడతనేని.రమేష్డి హరి , ఉడతానేని.వెంకట్. ఉడతనేనీ. శ్రీనివాసరావు అచ్చయ చౌదరి,మానికొండ ఉమకర్.డి సురేష్ బండి. వేణు. ఎమ్ వేంకటేశ్వర రావు .తాళ్లూరి రాము ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల అధ్యక్షురాలుగా తాళ్లూరి మౌనిక



బోనకల్. జనవరి 10. నిజం చెపుతాం:ఎన్నికైన సందర్భంగా తాళ్లూరి మౌనిక మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల శాఖ అధ్యక్షురాలుగా నన్ను నియమించినందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, ఖమ్మం జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, అదేవిధంగా భారతీయ జనతా పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అనటానికి ప్రత్యక్ష ఉదాహరణగా తన నియామకమే ఒక ఉదాహరణ అని చెప్పారు, దళిత మహిళనైన నన్ను జాతీయ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ మండల అధ్యక్షురాలుగా నియమించటం చాలా గర్వకారణంగా ఉందని ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ దినదనాభివృద్ధి చెందుతుందని అదే విధంగా బోనకల్ మండలంలో గ్రామ గ్రామాన ప్రతి పోలింగ్ బూత్ లో కూడా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం



తల్లాడ జనవరి 10 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కురనవల్లి హై స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తేల్లూరి చిన్న ఏసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచు కిరణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెక్రటరీ కృపావతి ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ కర్ష రమణ కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ భూక్య శ్రీదేవి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధూరి కృష్ణవేణి ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా సెక్రెటరీ సౌజన్య ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీ ఎస్ లిల్లమ్మ కొనిజర్ల మండల సెక్రెటరీ రాధా తల్లాడ మండల ప్రెసిడెంట్ గంజాయి కుమారి మరియు స్కూల్ హెచ్ఎం టీచర్స్ అందరూ పాల్గొని ఈ యొక్క అవగాహన సదస్సు విజయవంతం చేయడం జరిగినది ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణవేణి

## పెండింగ్లో ఉన్న డీఎలను ప్రకటించాలి టీఎస్ యుటిఎఫ్




బోనకల్, జనవరి 10. నిజం చెపుతాం: పెండింగ్ లో ఉన్న డిఏ లను వెంటనే ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు బోనకల్లో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, కేజీబివి ఉపాధ్యాయులకు మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని , రెసిడెన్షియల్ పాఠశాల సమయ సారణిని మార్చాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, సమగ్ర సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రశ్నించే గొంతుక ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని మరొక మారు శాసనమండలికి పంపించాలని ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు మండల అధ్యక్షుడు సిహెచ్ రంగారావు, కోశాధికారి జల్లా కోటయ్య, సీనియర్ నాయకులు నాగ మహేష్, మండల కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు, కే సురేష్ వి. రామారావు పి. రాణి, అల్వాల.నాగేందర్ ,ఎన్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు యు. గంగాభవాని నరేంద్ర సింహ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 10 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం: మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో బోగిమంటలు, రంగ వల్లులు వేసి వేడుకలు జరుపుకున్నరు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ మాట్లాడుతూ భవష్యత తరాల వారికి మన సాంప్రదాయాలు, కట్టుబాటులు, పండుగలు గుర్తు ఉండేలా నిర్వహించడం ఆనం దంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన రంగవల్లులను పరిశీలించి ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా వైకుంఠ ఏకాదశి....

## మండల అంతట ఆలయాలలో తెరుచుకున్న వైకుంఠ ద్వారాలు..



బోనకల్, జనవరి 10. నిజం చెపుతాం: అత్యంత పవిత్రమైన ముక్కోటి ఏకాదశి రోజు ఉత్తర ద్వార దర్శనానికే అంతా ప్రాధాన్యత ఇస్తారు. ఈ నేపథ్యంలో ఈ రోజు తెల్లవారుజాము 3 గంటల నుంచి భక్తులు ఆలయాలకు వెళ్లి ఉత్తర ద్వార దర్శనంతో ఆ దేవ దేవుడిని దర్శించుకుంటారు. ఈ క్రమంలో బోనకల్ మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో శుక్రవారం ఆలయంలో వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. అర్చకులు అన్ని గుళ్ళలో ఏకాంతంగా అభిషేకాన్ని నిర్వహించారు. శుక్రవారం వేకువజాము నుంచి భక్తులను దర్శనానికి వైకుంఠ ద్వారం గుండా దర్శించుకుంటున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, దేవుని ఆశీస్సులు తమపై ఉండాలని కోరుకున్నారు.







### - బారులు దీరిన భక్తులు...

గండిపేట్, జనవరి 10 (నిజం చెపుతాం): వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని నగరంలోని పలు ఆలయాలు భక్తులతో బారులు తీరారు. (ముక్కోటి) వైకుంఠ ఏకాదశి శుక్రవారం పర్వదినం పురస్కరించుకొని ఉదయం నుంచి ఆలయాల వద్ద భక్తులు స్వామివారి దర్శనం కోసం క్యూలో నిలుచున్నారు. జియాగూడలోని రంగనాథ్ స్వామి ఆలయంలో స్వామివారికి ఉదయం 3 గంటల ప్రత్యేక పూజలు ఆలయ నిర్వహకులు నిర్వహించారు. ఈ క్రమంలో ఉదయం భక్తులు కిలోమీటర్ మేర క్యూలో నిల్చున్నారు. స్వామి వారి దర్శనం శుక్రవారం లక్ష పైన భక్తులు దర్శించుకున్నారని, అర్ధరాత్రి వరకు కూడా స్వామివారి దర్శనం కోసం క్యూలో భక్తులు నిల్చున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టీ త్రివేంగలాచారి ఆలయ ప్రతినిధి శేషాచార్యులు తెలిపారు.

### స్వామివారిని దర్శించుకున్న వీఐపీలు...

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శుక్రవారం ఉదయం జియాగూడ రంగనాథ్ స్వామి దేవాలయంలో రాష్ట్ర పోలీస్ డిజిపి జితేందర్ కుటుంబ సభ్యులతో దేవాలయానికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. అంతకుముందే రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సతీమణి సబిత స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా రాష్ట్ర మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా జియాగూడ రంగనాథ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా దేవాలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ప్రత్యేక అలంకరణ నిర్వహించారు.


### సంఘం రామాలయంలో...

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని లంగర్ హౌస్ సంగం రామాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి మఠాధిపతి రాహుల్ దాస్ బాబా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఐదు గంటల నుంచి అర్ధరాత్రి వరకు స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆలయంలో ప్రత్యేకమైన అలంకరణ చేయడంతో భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, లింగారెడ్డి, పూర్ణచంద్రరావు, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

### భారీ పోలీస్ బందోబస్తు...

వైకుంఠ ఏకాదశి పండుగ పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నుండి రాత్రి వరకు సౌత్ అండ్ వెస్ట్ జోన్ పరిధిలోని పలు ఆలయాలలో పోలీస్ భారీ బందోబస్తును నిర్వహించినట్లు డిసిపి చంద్రమోహన్ తెలిపారు. కాగా జియగూడ శ్రీ రంగనాథ స్వామి టెంపుల్ వద్ద భారీ సంఖ్యలో భక్తులు రావడంతో పోలీస్ బందోబస్తులను కూడా భారీగానే నిర్వహించినట్లు డిసిపి పేర్కొన్నారు.

## ఇష్టపడి చదివితే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చు



**- మండల విద్యాశాఖ అధికారి గడ్డం మంజుల**

**- పదవతరగతి విద్యార్థులకు మాథ్స్ స్టడీ మెటీరియల్ అందించిన వరంగల్ ఎల్బి కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ బిల్లా మధన్ మోహన్**

కరకగూడెం 10 ( నిజం న్యూస్ ): విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు వెళ్లవచ్చని కరకగూడెం ఎంఈఓ గడ్డం మంజుల అన్నారు. వరంగల్ జిల్లా ఎల్బీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ బిల్లా మదన్ మోహన్ వారి తల్లిదండ్రులు బిల్లా నర్సయ్య జానకి దంపతుల జ్ఞాపకార్థంగా మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్నట్లు జంతు శాస్త్రం సీనియర్ అధ్యాపకులు డాక్టర్ లింగంపల్లి దయానంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం బట్టుపల్లి అనంతరం జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆయా కాంప్లెక్స్ హెడ్ మాస్టర్స్ మోహన్ బాబు,కిరణ్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత్ కుమార్, లక్ష్మణ్ కోట్ల.రాజు తదితరులు పాల్గొన్నారు.

## జ్వరంతో యువకుడు మృతి..



చర్ల జనవరి 10 (నిజాం న్యూస్ ) మండల పరిధిలోని గొమ్ముగూడెం గ్రామానికి చెందిన సంక పాప వెంకటేష్(20) శుక్రవారం మృతి చెందాడు. వెంకటేష్ ఇంటర్ వరకు చదువుకొన్నాడు. కుటుంబ పోషణ కొరకు తండ్రి ప్రభాకర్ కు ఆసరాగా ఉంటున్నాడు. వారం రోజులుగా జ్వరంతో వరి ధాల్వా నాట్లకు కూలి పనికి వెళ్తున్నాడు. గురువారం జ్వరంతో బాధపడుతున్న వెంకటేష్ ను కుటుంబ సభ్యులు భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు తండ్రి ప్రభాకర్ రావు తెలిపారు. చేతికందిన కొడుకు మృతి చెందడంతో కుటుంబం బోరున విలపిస్తుంది. అందరితో కలసి మెలిసి ఉండే వెంకటేష్ మృతి తో గొమ్ముగూడెం శోకసంద్రంలో మునిగి పోయింది

## ఘనంగా మహమ్మద్ గౌస్ ఉద్దీన్ జన్మదిన వేడుకలు



శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫిజ్ పెట్ జనవరి10( నిజం చెబుతాం న్యూస్ )కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు స్నేహితులు మరియు శ్రేయోభిలాషుల ప్రేమాభిమానాల మధ్య మహమ్మద్ గౌస్ ఉద్దీన్ ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ సభ్యులు కేక్ కట్ చేసి తన 36వ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ వేడుకలో పాల్గొన్న మహమ్మద్ బషీరుద్దీన్ ఏఐపీసీ మెంబర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మీడియాతో బసిరుద్దీన్ మాట్లాడుతూ, గౌసుద్దీన్ ఆయురారోగ్యాలతో ఉండి ప్రజా సేవకుడిగా, రాజకీయంగాను ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అల్లా తో ప్రార్థిస్తున్నాం అని చెప్పారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ పాషా ఎన్. యు. సి శేర్లింగంపల్లి మండల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ, గౌస్ ఉద్దీన్ ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటూ అందరి అభినందనలు పొందుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మనసులో స్థానం సంపాదించుకున్న వ్యక్తి అని కొనియాడారు మీరు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ విజయం దిశగా ప్రయాణించాలని మనస్ఫూర్తిగా అల్లాతో ప్రార్థిస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఫహీమ్ ఉద్దీన్, షైక్ ఇంటియాజ్, మహమ్మద్ రహీం, మహమ్మద్ శంషు, సయ్యద్ అల్లాద్దీన్, జానీ,షైక్ ఫహీమ్, తదితరులు పాల్గొన్నారు

# దోమలు బాబోయ్ దోమలు వణుకుతున్న ప్రజలు

### -పట్టించుకోని అధికారులు



శేరిలింగంపల్లి, జనవరీ 10 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ వర్షాకాలం ముగిసిపోయి చలికాలం కావడంతో పరిసరాలన్ని గడ్డి, చిన్న చిన్న మొక్కలతో పచ్చగా మారిపోయాయి. ధీంతో పాటే దోమలు కూడా విపరీతంగా పెరిగిపోయి మనుషుల మీద దండ యాత్ర చేస్తున్నాయి. వాటిని లార్వా దశలోనే నిర్మూలించాల్సిన అధికారులుపట్టించుకోకపోవడం తో అవి మరింతగా వృద్ధి చెందాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ సర్కిల్ మియాపూర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తిల్లో దోమలు వీర విహారం చేస్తున్నాయని గ్రామస్తులు, కాలనీ వాసులు తెలిపారు. గత కొన్ని రోజులుగా దోమల బెడద ఎక్కువైందనీ, వీటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్త%శీ% చేస్తున్నారు. గతం లో పిర్యాదు చేయగా ఒకసారి రెండు సార్లు ఫాగింగ్ చేశారని, మళ్ళీ నాలుగైదు నెలలు గా ఒక్కసారి కూడా ఫాగింగ్ చేయడం లేదని వాపోతున్నారు.దోమల మందు పిచికారీ చేయాలి - గ్రామస్తులు మక్త గ్రామం లో దోమల నివారణకు దోమల మందును పిచికారీ చేయాలనీ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. వీధుల్లో, చెత్త వేసే ప్రాంతాల్లో, నీరు నిలువ ఉండే ప్రాంతాలు, చెరువు చుట్టూ దోమ నివారణకు స్ప్రే లు పిచికారీ చేయాలనీ కోరుతున్నారు. ఈ విషయమై అధికారులకు ఆన్ లైన్ ద్వారా పిర్యాదులు చేసినా ఎవ్వరు పట్టించుకోవడం లేదన్నారు. వైరల్ ఫివర్ లు వచ్చే అవకాశం ఉంది... అసలే వర్షాకాలం కావడంతో సాధారణంగా వైరల్ ఫివర్ లు వస్తుంటాయి. పైగా దోమలు ఎక్కువవ్వడంతో డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు.గ్రామం లో, గ్రామం చుట్టూ పక్కలా చెత్త కుప్పలు, మురికి నీటి ప్రవాహాలు ఉండడంతో పాటు, పిచ్చి మొక్కలు కూడా విపరీతంగా పెరిగాయని ఇవన్నీ దోమలు పెరగడానికి కారణమాయ్యాయని, వీటిని తొలిగించాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు. ఫాగింగ్ తో పాటు, దోమల నివారణకు మందులను పిచికారీ చేయాలనీ వారు కోరుతున్నారుఅధికారులు చర్యలు తీసుకోవాలి దోమల నివారణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు. ఇపుడు అసలే కొత్త కొత్త రోగాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మరోసారి కరోనా లాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారని, వాటిని దృష్టిలో ఉంచుకొని అయినా మున్సిపల్ అధికారులు దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అయన అన్నారు.

## పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సహకరిస్తా

### - చింతపల్లి వెంకటయ్య గౌడ్..



మాడ్గుల జనవరి 10 (నిజం చెపుతాం)మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామానికి చెందిన చింతపల్లి వెంకటయ్య గౌడ్ రైతు కుటుంబంలో జన్మించి తన పని తాను చేసుకుంటు గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన అన్ని వర్గాల ప్రజలకు ఆపద సమయంలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని ఆయన అన్నారు.శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఆయన కూతురు చింతపల్లి జనని జ్ఞాపకార్థంగా ఎగ్జామ్ ప్యాడ్స్,కంబాక్స్ లు, పెన్నులు అదేవిధంగా క్రికెట్ కిట్టు,క్రీడ దుస్తులు అందజేసినట్టు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కలకొండ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఆయన అన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకొని చదివిన పాఠశాలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బూరెల సుమన్, బాచమోని మల్లేష్, వెంకటాచారి, బాలగోని యాదయ్య, లక్ష్మణ్ నాయక్, ఉడుతల వెంకటయ్య, రెడ్డమోని రామయ్య, నాయిని సత్యనారాయణ, గోరంట్ల శ్రీను, పున్నం సతీష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లవి మోడల్ స్కూల్ నందు ఘనంగా సంక్రాతి సంబురాలు





సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిధి జనవరి 10 (నిజం చెపుతాం ) నారాయణ ఖేడ్ పట్టణం లోని పల్లవి మోడల్ స్కూల్ నందు శుక్రవారం నాడు సంక్రాతి పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని డైరెక్టర్ డి ఓం ప్రకాష్ తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు. పోషకులు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. వీరికి పాఠశాల యా జ వ ా న్య ం . బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవళిక ఉపాధ్యాయులు. పోషకులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిల్ నెంబర్ మండల అధ్యక్షులు సన్మానించిన బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



ఊర్కొండ 10 (నిజం చెపుతాం) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం మండల కేంద్రంలో ఈరోజు భారతీయ జనతా పార్టీ ఉరుకొండ మండల శాఖ అధ్యక్షులు ఓర్సు ఆంజనేయులు ఆధ్వర్యంలో పాలమూరు జిల్లా కౌన్సిల్ నెంబర్ గా ఎన్నిక కాబడిన ముచ్చర్ల లక్ష్మారెడ్డి నూతనంగా ఎన్నుకోబడిన ఊరుకొండ మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిద్దరికీ అభినందన కార్యక్రమం చేయడానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు ముచర్ల జనార్దన్ రెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన పాలమూరు జిల్లా కౌన్సిలర్ నెంబర్ ముచ్చర్ల లక్ష్మారెడ్డి అదేవిధంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు కే రాజేంద్ర గౌడ్ శాలువలతో సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దలు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ బాధ్యతలు స్వీకరించిన మీరు పార్టీ ని బలోపేతం చేస్తూ రేపు జరగబోయే స్థానిక ఎన్నికలలో సర్పంచు లను ఎంపిటిసిలను జడ్పిటిసి లను గెలిపిస్తూ మరి మండలానికి మంచి పేరు తేవడానికి కంకణబద్ధులై పని చేస్తారని కోరుకుంటున్నాను అదేవిధంగా 17వ తారీకు జడ్చర్ల అసెంబ్లీ బిజెపి పార్టీ ఆఫీస్ నూతన ప్రారంభోత్సవం సందర్భంగా కార్యకర్తలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల శాఖ కోరనైనది ఈ కార్యక్రమామ్ లో జిల్లా మండల సీనియర్ నాయకులు వివిధ గ్రామాల కార్యకర్తలు హాజరు కావడం జరిగింది.

# శ్రీ చైతన్య లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### - అలరించిన శ్రీ చైతన్య పిల్లల గాలిపటాలు



వెల్గటూర్ జనవరి 10(నిజం చెపుతాం )మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు సంక్రాం తి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ భారతీ య సాంప్రదాయం లో సంక్రాతి ఒక ముఖ్యమైన పండుగ అని సూర్యుడు మకర రాశిలో ప్రవే శించే సమయం లో సంక్రాంతి పండగ జరుపుకుంటామని , బోగి, సంక్రాంతి రోజు ఇళ్ల ముందు గొబ్బేమ్మ లతో వాకిళ్ళు అలంకరించి హరిదాసుల, గంగిరెద్దుల విన్యాసాలతో పండుగ వాతావరణం సంతరించుకొంటుందని అన్నారు.అనంతరం విద్యా ర్థులు భోగి మంటలు వేసి రక రకాల ముగ్గులు వేసి పాఠశాల లో సంక్రాంతి శోభ ను నింపారు. విద్యార్థులు కైట్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు గాలిపటాలు ఎక్కువ ఎత్తు ఎగిరేసిన పిల్లలకు, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయుల బహుమతులు అందజేశారు. విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ఎండి . శహిదొద్దిన్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.జ్యోతి ఉపాధ్యాయు లు రాజేష్ , శ్రావణి, కార్తీక, సమత,వి.శిరీష, నవ్య, మంజు భార్గవి,శ్రీ లేఖ, మమత, సాహితి, అనూష, మల్లేశ్వరి,, శిరీష, స్వప్న,సువర్ణ, రజిత, వనజ, ఆండాళ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, జనవరి 10 (నిజం చెబుతాం)రామంతపూర్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలను సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్దం మోహన్ రెడ్డి, రాష్ట్ర యూత్ మాజీ కార్యదర్శి గడ్డం రవికుమార్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి , అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ పజ్జురి పావని రెడ్డి, జన్నంపల్లి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్ రెడ్డి, తవిడి బోయిన గిరిబాబు,మోహన్ రెడ్డి,రాఘవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ కోటేశ్, షర్ఫుద్దీన్, బిక్షపతి చారి తదితరులు హాజరై మైనంపల్లి హనుమంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైనంపల్లి హనుమంతరావు ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటుపడుతూ పరిష్కారం కోసం కృషి చేస్తున్న, పార్టీ అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న ఆయనకు పార్టీలో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 10( నిజం చెబుతాం) వైకుంఠ ఏకాదశి సందర్భంగా చిల్కానగర్ డివిజన్ బీరప్ప గడ్డ శ్రీ తేనె లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో , ఉప్పల్ కనిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో మరియు ఉప్పల్ శ్రీరామ కాలనీ లోని శ్రీ సీత రామచంద్ర స్వామి ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముష్యం శ్రీనివాస్ ,ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్ , బాచుపల్లి నిరంజన్, జట్ట కిషోర్, శ్రీనివాసరెడ్డి, పంగ మహేందర్ రెడ్డి చింతల నరసింహారెడ్డి దేవాలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలకు వంట పాత్రల పంపిణీ

### - విద్యార్థుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం - ఏఎంసీ చైర్మన్



వెల్గటూర్ జనవరి 10(నిజం చెపుతాం )వెల్గటూర్ ఉమ్మడి మండలంలోని 39 ప్రభుత్వ పాఠశాలలకు వంట పాత్రలు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాడి గోపిక జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ....రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ విద్యార్థులు కృషి కోసం పనిచేస్తుందని అన్నారు. ఇప్పటివరకు గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు వంట పాత్రలను పంపిణీ చేయలేదని , కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వంట పాత్రలను పంపిణీ చేయడం హర్షినియంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మండల విద్యాధికారి భోనగిరి ప్రభాకర్, సూపరిండెంట్ సూర్యారావు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, చంద్రకళ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, ఎండపల్లి ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి , మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్ ,మాజీ ఉప సర్పంచ్ గుండాడి సందీప్ రెడ్డి, సింగటి వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి రమేష్ , బీసీ సెల్ అధ్యక్షుడు ఉదయ గౌడ్ , కుస లక్ష్మణ్, ఇంజపూరి రాకేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సదర్భంగా సత్యనారాయణ స్వామి ఆలయం ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 10 (నిజం చెబుతాం) రామాంతపూర్ డివిజన్ వైకుంఠ ఏకాదశి సదర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి , మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు తో కలిసి ఇంద్రానగర్ శ్రీ రమాసహితా సత్యనారయణ స్వామీ అలయం లో, గొఖలే నగర్ వేంకటేశ్వర స్వామీ అలయాలను సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,రామసహాయం శ్రీనివాస్ రెడ్డి ,సురం శంకర్ ,చాంద్ పాషా ,వెంపటి శ్రీను,ఆలే రమేష్ ,మద్దురి శ్రీనివాస్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,రవి,గౌతమ్,జెసిబి రాజు,సురేష్ ,వంశీ యాదవ్ తదితరులు పాల్గోన్నారు

# రైతులను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే ...

### - ఎమ్మెల్యే అడ్లూరి రైతు పక్షపాతి - కాంగ్రెస్ నాయకులు



వెల్గటూర్ జనవరి 10(నిజం చెపుతాం )వెల్గటూర్ వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులను మోసం చేసింది గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వమే అని, ఎమ్మెల్యే అడ్లూరి రైతుల పక్షపాతి అని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల వ్యవసాయ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సారెస్పీ నుండి జోన్1 , జోన్ 2 లు గా నీళ్లను ప్రభుత్వం రైతులకు విడుదల చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఇప్పటికే ఎస్ ఆర్ ఎస్ పి నుండి నీళ్లను విడుదల చేస్తున్న ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని అన్నారు. రైతులను మోసం చేయడంలో గత ప్రభుత్వం ముందు వరసలో ఉంటుందని .... గతంలో రంగదాముని పల్లెకు నీళ్లు పోవాలంటే టాటా ఏసీలు మాట్లాడుకుని క్యాంప్ ఆఫీసుల చుట్టూ తిరిగిన పనులు జరిగేవి కాలేని దుస్థితి ... గత ప్రభుత్వం రంగాధముని పల్లె కెనాల్ బైపాస్ కి 7 కోట్ల రూపాయలు , 300 కోట్ల రూపాయల ఎస్టిమేషన్ తో రిజర్వాయర్ కట్టిస్తామని చెప్పి రెండిటి

# నిరుద్యోగ రహిత మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 10( నిజం చెబుతాం )తొమ్మిది అసెంబ్లీ( ఎల్బీ నగర్, ఉప్పల్, మల్కాజగిరి, మేడ్చల్, కంటోన్మెంట్, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, హుజూరాబాద్, గజ్వేల్) నియోజకవర్గాల్లో నిరుద్యోగ సర్వే మొదలు పెట్టిన ఈటల రాజేందర్. నెలకు వెయ్యి ఉద్యోగాల కల్పన లక్ష్యం. నిరుద్యోగ రహిత నియోజకవర్గాలుగా తీర్చిదిద్దడం నా లక్ష్యం అంటున్న ఈటల. ఇందుకోసం నిపుణ ఎన్జీఓ సమన్వయంతో ఎంప్లాయిమెంట్ సెల్ ను ప్రారంభించారు. నిరుద్యోగరహిత మల్కాజ్గిరి పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా షామీర్ పేట నివాసంలో ఆయన మాట్లాడుతూ నా 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రతి నిత్యం ఎదురుకుంటున్న సమస్య నిరుద్యోగ్య సమస్య. ఈరోజుల్లో ప్రతి ఒక్కరూ చదువుకుంటున్నారు.కానీ అందరికీ ఉద్యోగ అవకాశాలు రావడం లేదు. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సమస్య పరిష్కారానికి నాలుగు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ లో పెట్టారు. ఈ యువతకు పని కలిపించాలి దేశ నిర్మాణంలో భాగస్వామ్యులను చేయాలని సంకల్పించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో, హుజూరాబాద్, గజ్వేల్ నియోజకవర్గాల్లోశుక్రవారం నుండి ఇంటింటికి సర్వే నిర్వహిస్తారు. ఎవరెవరు నిరుద్యోగులున్నారు వారికి ఎలాంటి ఉద్యోగాలు కావాలి నివేదిక రూపొందిస్తారు. ప్రతి నెల వెయ్యికి తగ్గకుండా ఉద్యోగాలు కలిపించడమే ఈ సంస్థ లక్ష్యం. మా నియోజకవర్గంలో అనేక కంపెనీలు ఉన్నాయి వాటిల్లో ఉద్యోగాలు కల్పించదమే మా ఎజెండా. నిరుద్యోగ రహిత పార్లమెంట్ నియోజకవర్గంగా తయారుచేయడమే నా లక్ష్యం. దీనిని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ కూడా పెడతాం. ఇక్కడే కాదు విదేశాల్లో కూడా నర్సులు, ఇతర టెక్నికల్ ఉద్యోగాలు కల్పించే ఏర్పాటు చేస్తున్నాం.

# .సింగూర్ ప్రాజెక్ట్ హరిత రెస్టారెంట్ లో ప్రేమ జంట ఆత్మహత్య



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి జనవరి 10(నిజం చెవుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని నిజంపేటకు చెందిన ఉదయ్ కుమార్ 21 మౌనిక 19 గురువారం ఇంటి నుండి వెళ్లిపోయిన ప్రేమ జంట తల్లిదండ్రులు పెళ్లికి ఒప్పుకోకపోవడంతో సూసైడ్ చేసుకున్నట్లు తెలుస్తుంది మునిపల్లి మండలం భూసరెడ్డి పల్లి శివారులో సింగూర్ ప్రాజెక్టు కట్ట ప్రక్కన ఉన్న హరిత రెస్టారెంట్లో ప్రేమ జంట ఆత్మహత్య చేసుకుంది పోలీసులు హెూటల్ నిర్వాహకుల కథనం ప్రకారం గురువారం సాయంత్రం హరిత రెస్టారెంట్లో రూము అద్దెకు తీసుకొని ఓ ప్రేమ జంట ఉన్నారు హెూటల్ గదిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు

# మల్కాజిగిరి జిల్లాలో ఉప్పల్ ఆర్టీఓ కార్యాలయంలో ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 10 (నిజం చెబుతాం)తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ( టీ ఎన్ జి ఓ ఎస్ ), ఉప్పల్ ఆర్టీఓ కార్యాలయంలో ఉద్యోగుల సభ్యత్వ నమోదులో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు ఉద్యోగులు సిబ్బంది పాల్గొని, సంఘం యొక్క లక్ష్యాలను పూర్ణంగా అనుసరించేందుకు తమ అంగీకారం ప్రకటించారు. ఈ ప్రచారాన్ని ఉద్యోగుల జే ఏ సి చైర్మన్ జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాశ్, అసోసియేట్ అధ్యక్షులు శమ్యూల్ పాల్ కార్యదర్శి భారత్ కుమార్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ఉద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి, సభ్యత్వం పొందడం వల్ల వచ్చే ప్రయోజనాలు, సమస్యలపై చర్చలు నిర్వహించారు. ఉద్యోగుల హక్కులు సాధించడం, వారి విధి విధానాలను మెరుగుపరచడం ముఖ్యమైన అంశాలుగా సంఘం నేతృత్వం చెప్పారు.ఈ సందర్భంగా ఆర్టీఓ కార్యాలయంలో ఉద్యోగులు సిబ్బంది, అధ్యక్షుడు కార్యదర్శికి సన్మానం చేశారు, జిల్లా వ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమం కోసం వారి నిరంతర కృషికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బి. రవి ప్రకాశ్, అధ్యక్షుడు మాట్లాడుతూ, ఆర్టీఓ సిబ్బంది అందించిన ఉత్కృష్ట స్వాగతానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన, ఉద్యోగుల అనేకకాలాల సమస్యలను పరిష్కరించడానికి సంఘం పనిచేస్తున్నట్లు తెలియజేసి, ఉద్యోగుల అభ్యర్థనలు, సమస్యలు సంబంధిత అధికారుల వద్ద చేరి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, జిల్లా వ్యాప్తిగా ఉద్యోగులందరినీ సంఘంలో చేరి, సంఘం బలాన్ని పెంచడంలో భాగస్వాములుగా ఉండాలని అభ్యర్థించారు.

# ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయండి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 10 (నిజం చెబుతాం)ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జెన్ శేఖర్, ప్రభుదాస్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా ఉప్పల్ ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 10 (నిజం చెబుతాం)ఆశ వర్కర్ల సమస్యల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.డాక్టర్ ఏ ఎస్ ఆర్ నగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశా వర్కర్లు ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తమ డిమాండ్లను అసెంబ్లీలో లేవనెత్తాలని వారు అన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గారు ఆశా వర్కర్లవి న్యాయమైన డిమాండ్ అని వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# శ్రీ రామసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో పరమేశ్వర్ రెడ్డి పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 10 (నిజం చెబుతాం)వైకుంఠ ఏకాదశి సందర్భంగా రామంతాపూర్ లోని శ్రీ రామసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ఈఓ విజయ భారతి ,దేవాలయ ట్రస్టీ ఛైర్మెన్ నర్సింహా రెడ్డి ,ఆలయ ధర్మకర్తలు గూడామణి విజయ్ భాస్కర్ గంగ పుత్ర ,ముత్యాల బాబు ,బులెట్ అశోక్ ,పూస సత్యనారాయణ,అంబికా ,కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్ , వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,నామ్ రాజీ రెడ్డి సతీష్ గౌడ్ ,సత్తి రెడ్డి షాగా శ్రీధర్ , సందీప్ ,భాస్కర్ ,జిల్ల ,అరుణ్ సాయి ,లింగం సంధ్య రాణి ,శంకర్ ,పాల్గొన్నారుజి